● యాదాద్రిలో 'అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్' బృందం



యాదాద్రి ఆలయ అభివృద్ధి పనులను ఆల్ ఇండియా అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కళాశాల బృందానికి వివరిస్తున్న వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు, ఆలయ ఈవో గీత

20

epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

యాదాద్రి

భువనగిరి

గురువారం ● 24 ఆగస్టు 2017



కలెక్టర్ సుడిగాలి

పర్యటన

ఆలేరు మండలం శారాజీపేట పీహెచ్‌సీ తనిఖీ

గుట్ట మండలం వంగపల్లి, ఆలేరు మండలం శ్రీనివాసపురంలో హరితహారం పరిశీలన

6

లారీని ఢీకొట్టిన

గరుడ బస్సు

- ఏడుగురికి తీవ్ర, 10 మందికి స్వల్ప గాయాలు
- ఇద్దరి పరిస్థితి విషమం

3

సారమెరిగి సాగు చేయమన్నారు పెద్దలు... అలా చేస్తేనే అన్నదాతకు ప్రయోజనం.. అందుకే నేల రకాన్ని బట్టి ఏ పంట సాగు చేయాలి.. ఎంత మోతాదులో ఎరువులు వాడాలనే విషయాలను వివరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భూసార పరీక్షలకు అధిక ప్రాధాన్యమిస్తున్నాయి. అయితే యాదాద్రిభువనగిరి జిల్లాలో క్షేత్రస్థాయిలో పరిస్థితులు అనుకూలించక.. భూసార పరీక్షలు నిస్సారంగా మారాయి. పరీక్షలకు అనుగుణమైన సదుపాయాలు, సిబ్బంది లేక పనిఒత్తిడితో ప్రభుత్వ లక్ష్యం నెరవేరని పరిస్థితులు నెలకొన్నాయి.


(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

భూసారం.. నిస్సారం





భువనగిరిలోని భూసార పరీక్ష కేంద్రం, సేకరించిన మట్టి నమూనాలు



సమగ్ర రైతు సర్వేలో వ్యవసాయ సిబ్బంది నిమగ్నం

భూసార పరీక్షల్లో తాత్సారం

జిల్లాలో సేకరించిన మట్టి నమూనాలు 13,882

పరీక్షలు జరిపింది 682

7



చౌటుప్పల్ మండలంలో పరిశ్రమల నుంచి వదులుతోన్న వ్యర్థ రసాయనాలు

కాలుష్యంపై...

ఉద్యమం

- యథేచ్ఛగా వ్యర్థాల పారబోత
- దెబ్బతింటున్న పర్యావరణం
- తాగే నీరూ కలుషితం
- విసిగి వేసారిన ప్రజలు
- కాలుష్యకారక పరిశ్రమలపై ఊపందుకుంటున్న ఉద్యమాలు
- యాజమాన్యాల ఉక్కిరిబిక్కిరి

పచ్చని పైర్లతో కళకళలాడాల్సిన పల్లెలు కాలుష్య కారక పరిశ్రమల కారణంగా కల్లోలమవుతున్నాయి. పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం విషతుల్యమవుతున్నాయి. జిల్లాలోని చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి, బీబీనగర్, బొమ్మలరామారం తదితర ప్రాంతాల్లో రెడ్ కేటగిరీకి చెందిన పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని అధికారుల అంచనా. ఈ పరిశ్రమలు పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా రసాయన వ్యర్థాలను గ్రామ శివార్లు, మూసీ నదిలో విచ్చలవిడిగా పారబోస్తున్నాయి. అయినా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో కాలుష్యం ఘాటు రోజురోజుకు అధికమవుతోంది. దీంతో విసిగి వేసారిన ప్రజలు, ప్రజాప్రతినిధులు ఇక ఉద్యమం బాట పడుతున్నారు.

● చౌటుప్పల్ టౌన్

8

భారత సంస్కృతీసంప్రదాయాలు

ఎంతో గొప్పవి

దత్తాయిపల్లిని సందర్శించిన జపాన్ బృందం

వివరాలు 20 లో...



బోనాలు బతుకమ్మలతో జపాన్ బృందం సభ్యులు



గోరక్ష సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజాసింగ్

హిందూత్వంపై దాడులను

సహించం

- గోరక్షణకు చట్టపరిధిలో పోరాడతాం
- గోరక్షా గర్జనలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

వివరాలు 5 లో...

రైతులకు ఆధునిక యంత్రాలందించేందుకు...

● వ్యవసాయ యంత్రాల పరిశీలన
● పరిశీలనలో పాల్గొన్న మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్

మోత్కూరు: కర్ణాటక రాష్ట్రంలో వ్యవసాయానికి వినియోగిస్తున్న ఆధునిక వ్యవసాయ యంత్రాలను ఇటీవల పరిశీలించి వచ్చిన తెలంగాణ రాష్ట్ర అధికారుల బృందం బుధవారం హైదరాబాద్‌లోని కేంద్ర మెట్ట పంటల పరిశోధనా కేంద్రం, రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పలు రకాల వ్యవసాయ ఆధునిక యంత్రాలను పరిశీలించింది. పరిశీలనా బృందంలో టీఆర్‌ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఉన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ అగ్రికల్చర్ అండ్ ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయాన్ని, జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైతులు ఆధునిక యంత్రాలతో సాగు చేసిన వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి వచ్చిన ఈ బృందం మన రాష్ట్రంలోని యంత్రాలను కూడా పరిశీలించి వాటి వ్యత్యాసాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రవీణ్‌రావు వారితో మాట్లాడుతూ మధ్యప్రదేశ్, మహారాష్ట్రల్లో ఆధునిక వ్యవసాయ పరికరాలు మరింత బాగున్నట్లు తెలిసిందన్నారు. వాటిని కూడా ఈ బృందం పరిశీలించివచ్చినట్లయితే మన రాష్ట్రంలో సన్న, చిన్నకారు రైతులకు ఉపయోగపడే యంత్రాలను తయారు చేసుకోవచ్చన్నారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలను పరిశీలించిన అనంతరం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రైతులు పశు పోషణ చేసే స్థితిలో లేనందున సన్న, చిన్నకారు రైతులకు ఉపయోగపడే ఆధునిక యంత్రాలను తయారు చేయించి వారికి అందుబాటులోకి తెచ్చేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర బృందాన్ని ఇతర రాష్ట్రాలకు పంపి వాటిని పరిశీలింపజేశారన్నారు. త్వరలోనే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లోనూ పర్యటించి అక్కడి యంత్రాలను పరిశీలిస్తామన్నారు. యంత్రాలను పరిశీలించిన రాష్ట్ర బృందంలో ఆగ్రో చైర్మన్ కిషన్‌రావు, ఇరిగేషన్ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, హౌసింగ్ చైర్మన్ భూమారెడ్డి, ఏడీ శ్యాంసుందర్‌రెడ్డి, ఆగ్రోస్ ఆర్‌ఎం వెంకన్న ఉన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రవీణ్‌రావు


విత్తనాలు వేసే యంత్రాన్ని పరిశీలిస్తున్న అధికారుల బృందం

మహిళలకు సామాజిక న్యాయ, సమగ్రాభివృద్ధి కావాలి

● ఐద్వా జిల్లా కార్యదర్శి కీసరి అరుణ

భూదాన్‌పోచంపల్లి : మహిళలకు సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి జరుగాలని ఐద్వా యాదాద్రి-భువనగిరి జిల్లా కార్యదర్శి కీసరి అరుణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఐద్వా సంఘం జనరల్‌బాడీ సమావేశం గోషిక అన్నపూర్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కీసరి అరుణ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు మహిళా సాధికారిత అభివృద్ధి చేస్తామన్న వారు ఇప్పుడు మహిళలను విస్మరిస్తున్నారని అన్నారు. చట్ట సభల్లో రిజర్వేషన్ల బిల్లు అములుకు పెట్టాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పురుషులతో సమానంగా గౌరవం కల్పించినప్పుడే బంగారు తెలంగాణ సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో 93% ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనార్టీల సబ్బండ కులాల మహిళలు సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి కోసం యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఈనెల 29న ఎ.ఆర్ గార్డెన్స్‌లో జరుగనున్న సభకు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఐద్వా నాయకురాళ్లు సంగెం సరోజన, ఎస్.హైమావతి, వేముల అక్షయ, పవుడాల ఉపేందర్, అనిత, ఎలగందుల లక్ష్మి, సీత లక్ష్మమ్మ, సమ్మక్క, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కీసరి అరుణ

భూములను పరిశీలించిన ఆర్డీవో

రామన్నపేట: చౌటుప్పల్ డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో 25 ఏళ్ల నాటి భూమి వివరాలను తిరిగి ప్రక్షాళన చేపట్టే కార్యక్రమం చురుకుగా సాగుతుందని చౌటుప్పల్ ఆర్డీవో ఎస్. సూరజ్‌కుమార్ అన్నారు. మండలంలోని కక్కిరేణి, ఇస్కిల్ల గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్రాజెక్టు వారు భూములను ఆక్రమించుకున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించడానికి బుధవారం ఆర్డీవో ఆయా గ్రామాల్లో సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 3500 ఎకరాల భూములు కలిగిన రైతులు చనిపోయారని, వీరి పేరుపై కుటుంబ సభ్యులకు పౌతీ ఫహాణీలు, రికార్డుల వారిగా పరిశీలించి పేర్లపై నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ జి.లక్ష్మి, నాయబ్ తహసీల్దార్ ఎండి. ఇబ్రహీం పాల్గొన్నారు.

టీమాస్ రౌండ్ టేబుల్ సమావేశం



టీమాస్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

రామన్నపేట: తెలంగాణ సామాజిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి కోసం బుధవారం రామన్నపేటలో టీమాస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీమాస్ ఫోరం జిల్లా అధ్యక్షులు గట్టు రామచంద్రయ్య, వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ మాటూరి బాలరాజులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సామాజిక వర్గాల వెనుకబాటుకై తిరుగుబాటు చేయడమే టీమాస్ ప్రధాన లక్ష్యమని అన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చి సామాజిక వివక్షతను పెంచుతూ ప్రజా పోరాటాలను నిర్వీర్యం చేస్తూ అప్రజాస్వామిక్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఈ నెల 29న భువనగిరిలో జరిగే టీమాస్ ఫోరం జిల్లా ఆవిర్భావ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశానికి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మంద చంద్రయ్య అధ్యక్షత వహించగా వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎండి మన్సూరలీ, అబ్రహం కుమార్, కూరెల్ల నర్సింహాచారి, మీర్‌ఖాజా అలీ, జెల్లల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, పబ్బతి లింగయ్య, సమ్మయ్య, వనగంటి స్వామి, ఆనంద్, కందుల హనుమంతు, వేముల సైదులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి


చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

చౌటుప్పల్ రూరల్: చేనేతరంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజులు అన్నారు. బుధవారం చౌటుప్పల్ చేనేత సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత రంగ అభివృద్ధికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెడుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొంగు లావణ్యజంగయ్యగౌడ్, కందగట్ల భిక్షపతి, బడుగు లక్ష్మయ్య, శివ శంకర్, అంజయ్య, యాదగిరి, రఘునాథ్, గంజి వెంకటేశం, శ్రీరాములు, ప్రభాకర్, ధనుంజయలు పాల్గొన్నారు.

'అన్ని రంగాల్లో రాణించేలా కృషిచేయాలి'

మోత్కూరు: విద్యార్థులను కేవలం చదువుకే పరిమితం చేయకుండా అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా కృషి చేయాలని రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా కన్వీనర్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మోత్కూరు సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు రెడ్‌క్రాస్ సంస్థలో జూనియర్ సభ్యత్వం తీసుకుని సామాజిక సేవా కార్యక్రమాలు చేసేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం పాఠశాల పేరెంట్స్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నిమ్మల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా జహం గీర్, ప్రధాన కార్యదర్శిగా జెట్ట గణేష్, సంయుక్త కార్యదర్శిగా మెట్టు గణేష్, కోశాధికారిగా దాచ స్వాతి ఎన్నికయ్యారు. సమావేశంలో ప్రిన్సిపాల్ పి.మరియన్న, వైస్ ప్రిన్సిపాల్ పి.విజయ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలి:ఎస్ఐ

మోత్కూరు: గ్రామపంచాయతీ, పోలీస్‌శాఖ అనుమతి లేకుండా వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేయొద్దని ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక మండపం ఏర్పాటు చేసేచోట ఆ స్థలం యజమాని అనుమతి తీసుకోవాలని, మీసేవలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని మైక్ పర్మిషన్ పొందాలని, మండపానికి ఐదుగురు నిర్వహకుల గుర్తింపు వివరాలు సమర్పించాలన్నారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా శోభయాత్ర నిర్వహించాలని, గణేష్ ఊరేగింపు సందర్భంగా మద్యం, మత్తు పదార్థాలు తీసుకోరాదని ఆయన సూచించారు. మండపాల వద్ద స్వచ్ఛంద వలెంటీర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిర్వహకులు సంయమనంతో వ్యవహరించి వినాయక చవితి పర్వదినాన్ని, గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతి యుతంగా జరుపుకోవాలన్నారు. ఎంపీపీ ఓర్సు లక్ష్మీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఎంపీడీవో కె.వెంకటనర్సయ్య, తహసీల్దార్ జి.దశరథ తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొట్టిన గరుడ బస్సు

- ఏడుగురికి తీవ్ర, 10 మందికి స్వల్ప గాయాలు
- ఇద్దరి పరిస్థితి విషమం

చౌటుప్పల్ రూరల్: లారీని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఏడుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడగా, 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి. వివరాల ప్రకారం... బుధవారం విజయవాడ ఆటోనగర్ డిపోకు చెందిన ఏపీఎస్ఆర్టీసీ గరుడ బస్సు హైదరాబాద్‌కు వెళ్తుండగా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం జాతీయ రహదారిపై ముందుగా వెళ్తున్న లారీని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో బస్సులో ఉన్న ఏడుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడగా, 10 మంది స్వల్పంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడ్డ వారిలో హైదరాబాద్, విజయవాడ, గుంటూరుకు చెందిన కొట్లూరి రమాదేవి(56), కేతాని ఫణీకుమార్ (38), డీవీఎన్ రామకృష్ణ ప్రసాద్(38), పొట్ట రేణుక (24), అప్పల రాజు(47), శోభనాద్రా చార్యులు(50), సుబ్బారావు(40)లు ఉన్నారు. వీరిలో రమాదేవి, ఫణికుమార్ పరిస్థితి విషమంగా ఉండటం తో హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుప త్రికి తరలించారు. 108సిబ్బంది ఇఎం టి వెంకటేశ్వర్లు మిగితా క్షతగాత్రుల కు చికిత్స మేరకు అంబులెన్స్‌లో చౌటుప్పల్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.



క్షతగాత్రులు ఫణికుమార్, రమాదేవి



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన గరుడ బస్సు

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో...

భువనగిరి టౌన్: మండలంలోని హన్మాపురం స్టేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి పట్టణానికి చెందిన గాజుల సురేశ్ మండలంలోని మన్నెవారి పంపు గ్రామంలో కరెంటు హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. రోజు వారిగా భువనగిరి నుంచి మన్నెవారి పంపు గ్రామా నికి ఉద్యోగ రీత్య బైకుపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో భువనగిరి - జగదేవ్‌పూర్ రహదారిలో హన్మాపురం స్టేజీ వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం సురేష్ బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో సురేష్ తలకు, నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 సిబ్బంది భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

యాదాద్రి రూరల్: రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. వరంగల్ జిల్లా చేర్యాల నాగ్‌పూర్ గ్రామానికి చెందిన నర్సయ్య (50) అనే వ్యక్తి గుట్ట నుంచి మండలంలోని గౌరాయిపల్లి మీదుగా ద్విచక్రవాహనంపై వరంగల్ వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నామని ఎస్ఐ నాగిరెడ్డి తెలిపారు.

30న స్కూల్ గేమ్స్

అడ్డగూడూరు: అడ్డగూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 30, 31 తేదీల్లో మండలస్థాయి పైకా క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంఈవో ఎం.అంజయ్య, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల కన్వీనర్ సిహెచ్.యాదయ్య తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు అండర్-14, అండర్-17 విభాగాల్లో బాల బాలికలకు వేర్వేరుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. వారి వెంట హెచ్ఎం అనంతరెడ్డి, పీఈటీ ఎ.బాలాజీ, రమేష్ ఉన్నారు.

పారిశుధ్య వారోత్సవాలు

అడ్డగూడూరు: మండల కేంద్రంలో పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా బుధవారం వీధుల వెంట గ్రామపంచాయతీ సిబ్బంది చెత్తాచెతారం తొలగించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

మోత్కూరు: సీఎం కేసీఆర్ రెడ్డి హాస్టల్ భవన నిర్మాణానికి 15 ఎకరాల స్థలం కేటాయించి, రూ.10 కోట్లు మంజూరు చేయడం పై మండల రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ సమన్యాయం చేస్తున్నారన్నారు. బంగారు తెలంగాణ దిశగా పయనిస్తున్న సీఎంకు ప్రజలు అండగా నిలవాలన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి కూడా తగిన న్యాయం చేస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు లింగాల జయపాల్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొణతం యాకూబ్‌రెడ్డి, కె.మధుసూదన్‌రెడ్డి, టి.సత్యనారాయణరెడ్డి, ఎస్.కృష్ణారెడ్డి, కె.శంకర్‌రెడ్డి, పసునూరు నర్సిరెడ్డి, ఆర్.అనిల్‌రెడ్డి, ముప్ప వెంకట్‌రెడ్డి, ఎ.వెంకట్‌రెడ్డి, వేమన్‌రెడ్డి, నర్సిరెడ్డి, లింగారెడ్డి, రామస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి: కూరపాటి



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

మోత్కూరు: టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టీమాస్ ఫోరం రాష్ట్ర ఆఫీస్ బేరర్ కూరపాటి రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూరు చేనేత సహకార సంఘంలో జరిగిన మండల టీమాస్ ఫోరం రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 93 శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనార్టీ, పేదల సంక్షేమాన్ని విస్మరించి రాష్ట్ర ప్రభుత్వం సంపన్నవర్గాలకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, కేజీ టు పీజీ లాంటి హామీలను అమలు చేసేలా ఒత్తిడి తెచ్చేందుకు ఈనెల 29న భువనగిరిలో టీమాస్ ఫోరం సమావేశం నిర్వహించనుందని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కల్వల సదానందరావు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం నర్సింహ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు పోచం భిక్షపతి, మోత్కూరు దేవేంద్రాచారి, బొల్లు యాదగిరి, బొడ్డుపల్లి మైసయ్య, ఎస్.శ్రీరాములు, డి.సత్యనారాయణ, పి.సోమయ్య, చిప్పలపల్లి అయిలయ్య, బి.వెం కన్న, యాదగిరి, కె.రాములు, శ్రీశైలం పాల్గొన్నారు.

'ఫొటో గ్రాఫర్లు నైపుణ్యాన్ని పెంచుకోవాలి'



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

వలిగొండ: ఫొటోగ్రాఫర్లు ఆధునిక సాంకేతిక పరికరాలను వినియోగించడంతో పాటు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని మండల ఫొటో, వీడియో గ్రాఫర్ల యూనియన్ అధ్యక్షుడు గుండ శ్రీను అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8,9, 10న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి వర్క్‌షాపు విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశా రు. కార్యక్రమంలో మండల ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

ఇందిరానగర్‌లో చోరీ

భువనగిరి క్రైం: భువనగిరి పట్టణంలోని ఇందిరానగర్‌లో బుధవారం పట్టపగలు ఓ ఇంట్లో చోరీ జరిగింది. ఇందిరానగర్‌కు చెందిన గాయపాక లక్ష్మమ్మ ఇంటి తలుపులకు గొళ్లం వేసి సమీపంలోని కిరాణషాపుకు వెళ్లింది. తిరిగి వచ్చేసరికి తలుపులు తెరిచి ఉండి ఇంట్లోని సామగ్రి చిందరవందరగా పడిఉండడం గమనించింది. ఇంట్లో పెట్టెలో దాచిన మూడు తులాల బంగారం నల్లపూసలు, కమ్మలు, మాటీలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయినట్లు గుర్తించిన బాధితురాలు పోలీసులకు సమాచారం అందజేసింది.

ఈతకు వెళ్లి యువకుడి మృతి

బొమ్మలరామారం: మండలంలోని ప్యారారం గ్రామంలో బావిలో ఈత కొట్టడానికి వెళ్లి యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన వనం మహేశ్ (24) స్నానం చేయడానికి తమ వ్యవసాయ క్షేత్రంలో గల బావిలో ఈత కొడుతుండగా మూర్ఛ రావడంతో నీటిలో మునిగి మృతి చెందాడు. మృతిని తండ్రి వనం చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సైదులు తెలిపారు.

62వ క్రీడల సమావేశం

మోటకొండూర్: పాఠశాలల 62వ క్రీడా సమావేశాన్ని బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలల ఎంఈవో లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఈ నెల 30న ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్ విభాగాల్లో పోటీలు పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడాపోటీలను పీఈటీలు విజయవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు టీకె రాజిరెడ్డి, మహదేవరెడ్డి, జ్యోతిరాజు, కుమారి, సత్తిరెడ్డి, పీఈటీలు మధుసుధన్, వినోద్‌కుమర్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మేధావుల ఫోరం జిల్లా కోకన్వీనర్‌గా శంకర్

ఆలేరు : మండలానికి చెందిన దాసి శంకర్ తెలంగాణ మేధావుల ఫోరం జిల్లా కో కన్వీనర్‌గా నియమితుల య్యారు. ఫోరం రాష్ట్ర కన్వీనర్ ఆచార్య పీఎల్ విశ్వేశ్వర రావు జిల్లా కన్వీనర్ కో కన్వీనర్లను నియమిస్తూ లేఖ అందించారు. కన్వీనర్‌గా భువనగిరికి చెందిన బర్ల పోశయ్య , కో కన్వీనర్‌గా శంకర్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికపై ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర కన్వీనర్ విశ్వేశ్వర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో మేధావుల ఫోరంను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఈసంద ర్భంగా చెప్పారు.

సకాలంలో బస్సులు నడపాలని ధర్నా

రాజాపేట : బస్సులు సక్రమంగా నడపాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం మండలంలోని రఘునాథపూర్ బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘునాథ్‌పూర్ నుంచి యాదగిరిగుట్టకు వెళ్ళే బస్సులు సకాలంలో రాకపోవడంతో కళాశాలల్లో హాజరుశాతం త గ్గుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తంచేశారు. బస్సులు విద్యార్థులకు అనుకూలంగా నడపాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బల్ల యాదేష్, నాయ కులు నరేష్, పాండు, సాయిరాం, సత్యసాయి, విద్యార్థులు ఉమ, మౌనిక, నరేష్, భవాని, అర్చన, రజిని పాల్గొన్నారు.

ముందస్తు అనుమతులు తప్పనిసరి

రాజాపేట : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. బక్రీద్, వినా యక చవితి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ బీసన్న కోరారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు ముందస్తు అను మతులు పొందాలని ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరా రు. శాంతియుతంగా జరుపుకునేందుకు ప్రజలందరూ సహక రించాల న్నారు. సమావేశంలో ఆర్ఐ సంతోష్‌కుమార్, ఏఎస్ఐలు కృష్ణ, చారి, నాయకులు అశోక్‌గౌడ్, మహేందర్‌గౌడ్, శ్రీను పాల్గొన్నారు.

ప్రజల మద్దతుతోనే ఉద్యమాలు

● సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్

యాదాద్రి రూరల్ : ప్రజా సంఘాలు, ప్రజల మద్దతుతోనే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగుతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. మండలంలోని పెద్దకందుకూర్ ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ కంపెనీ సమీపంలో సీఐటీయూ నాయకులు మెడికల్ ఇన్సూరెన్సు, వారసత్వ ఉద్యోగాల కోరకు చేపట్టిన దీక్ష శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు 37రోజులుగా చేపట్టిన రిలే దీక్షలకు యాజమాన్యం స్పందించకుండా వారి సహనాన్ని పరీక్షించడం హాస్యాస్పదమని విమర్శించారు. కార్మికుల శ్రమతో యాజమాన్యం అభివృద్ధి చెందుతూ కార్మికుల అలవెన్సులు ఇవ్వకపోవడం అన్యాయమని, కంపెనీలో రూలింగ్‌లో ఉన్న బీఎంఎస్ యాజమాన్యానికే మద్దతు ఇస్తూ కార్మికులకు తీరని ద్రోహం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సుబ్బులు సత్యనారాయణ, బుగ్గ శ్రీను, లక్ష్మీనర్సయ్య, కొండమడుగు నర్సింహ, సత్యనారాయణ, మాతయ్య, నగేష్, ఏలేందర్, ఉమ, అన్నపూర్ణ, మత్యాలమ్మ, బాలమణి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

బొమ్మలరామారం : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై మృతిచెందిన మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన దండు తిరుమలయ్య కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర నాయకుడు దొంతూరి శ్రీధర్‌రెడ్డి బుధవారం పరామర్శించి 5వేల ఆర్థిక సాయమందించారు. ఆయన వెంట బీజేపీ నాయకులతో పాటు గ్రామస్తులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం

మోటకొండూర్ : మత్స్య కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి మండల పరిధిలోని చాడ గ్రామంలో బుధవారం అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్య కార్మికుల సంక్షేమం కోసం ప్రస్తుతం వారికి అందిస్తున్న ఇన్సూరెన్స్ పాలసీలను పెంచిందన్నారు. అదేవిధంగా ప్రభుత్వమే ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేస్తుంద న్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ప్రతీ మత్స్య కార్మికుడు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్‌ఆఫీసర్ రవినాయక్, మత్స్య కార్మిక సంఘం గుర్రాల మల్లయ్య, ఉపాధ్యక్షులు రాజాపేట మౌనయ్య, గుండెబోయిన అయిలయ్య పాల్గొన్నారు.

నూతన పాలసీలు అవలంబించాలి

మోటకొండూర్ : రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వచ్చే అక్టోబర్‌లో నూతన పాలసీలను అవలంబించాలని గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు ఐలి సత్తయ్య గౌడ్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆందోళనలో జయప్రదం చేయాలన్నారు.

ప్రజాభిప్రాయం మేరకే రిజర్వాయర్ పనులు చేపట్టాలి

● మండల సభలో ఏకగ్రీవ తీర్మానం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రవీంద్రనాథ్‌గౌడ్

తుర్కపల్లి : ప్రజాభిప్రాయం మేరకే గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణ పనులు చేపట్టాలని మండల సభలో సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు మాట్లాడారు. గంధమల్లలో 9.5టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మిస్తే గ్రామాలు, వ్యవసాయ పొలాలు పూర్తిగా ముంపునకు గురై వారంతా రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. భూనిర్వాసితులకు పునరావాస చర్యలు చేపట్టాకే రిజర్వాయర్ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. రిజర్వాయర్ నిర్మాణంతో భూములు కోల్పోతున్న రైతులకు రిజర్వాయర్ కింద ప్రతీ రైతుకు ఎకరం భూమి ఇవ్వాలని, మండల పరిధిలోని గ్రామాన్ని పునర్నిర్మించి ప్రభుత్వమే ఇళ్లు కట్టించడంతో పాటు, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని పేర్కొన్నారు. భూ నిర్వాసితులకు ఎకరాకు 30లక్షల పరిహారం ఇవ్వాలని మండల సభలో సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో నిధుల్లేక మండల వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని ప్రభుత్వాలు ఇకనైనా స్పందించి మండల పరిషత్‌లకు విధులు, నిధులు ఇవ్వాలని మండల సభలో సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం పలు సమస్యలపై చర్చించారు. అనంతరం మండల సమావేశానికి తొలిసారిగా విచ్చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కాలె సుమలతతో పాటు ఉపాధి హామీ పథకంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా స్థాయి అవార్డు పొందిన ఈసీ రాజశేఖర్‌ను అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ నాగలక్ష్మి, ఎంపిడివో జలేందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ పలుగుల ఉమారాణి, కో ఆప్షన్ ఎండీ.యాకుబ్, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.



హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు

తెలంగాణలో అధికారమే బీజేపీ లక్ష్యం : శ్రీధర్‌రెడ్డి

● ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతూరి శ్రీధర్‌రెడ్డి

తుర్కపల్లి : తెలంగాణలో అధికారం చేపట్టడమే లక్ష్యంగా బీజేపీ ముందుకు పోతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతూరి శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని మల్కాపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 2019లో జరిగే ఎన్నికల్లో బీజేపీ అధికారం చేజిక్కించుకోవాలంటే కార్యకర్తల కృషి ఎంతో అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంద న్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అన్ని గ్రామాలనుంచి యువత పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారన్నారు. ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున బీజేపీలో చేరారు. సమావేశంలో రాష్ట్ర కిసాన్‌మోర్చ ఉపాధ్యక్షులు యాట పెంటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బానోతు చత్రు నాయక్, నాయకులు రంగారామాగౌడ్, నర్సింహయాదవ్, బి.నరేందర్, ఆకుల శ్రీను, సైదులు, శ్రీనివాస్‌యాదవ్, ఆనంద్ చారి, శ్రీనివాస్, శ్రీశైలం పాల్గొన్నారు.



బాలుడి ఫొటోతో కుటుంబసభ్యులు

అంతుచిక్కని ఆచూకీ

యాదాద్రి రూరల్ : పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన న్యాలపట్ల అరుణ్(5) మే 16న గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో కిడ్నాప్ గురై నేటికి వంద రోజులులైంది. ఇప్పటికైనా తమ పిల్లవాడు దొరకాలని కోరుతూ తల్లిదండ్రులు గంపెడు ఆశలతో ఎదురు చూస్తున్నారు.

హామీలను అమలు జరిపించేందుకు టీమాస్ ఆవిర్భావం



కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు

ఆలేరు : సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు జరిపించేందుకు తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక (టీమాస్ ఫోరం) ఆవిర్భవించిందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పాండు అన్నారు. పట్టణంలో బుధవారం నిర్వహించి న సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి వస్తే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేస్తామని హామీలు గుప్పించిన కేసీఆర్ రాష్ట్రం ఏర్పడి అధికారం చేపట్టి మూడేళ్లయినా చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రమేర్పడ్డాక కుల దురహంకార హత్యలు పెరిగాయని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వెలిబుచ్చారు. ఈ నెల 29న భువనగిరిలోని ఏఆర్ గార్డెన్‌లో నిర్వహించే టీమాస్ ఫోరం జిల్లా ఆవిర్భావ సభకు సామాజిక వర్గాలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సభ కరపత్రాన్ని విడుదల చేశారు. సమావేశంలో మండల నాయకులు అయిలయ్య, పౌల్, ఎక్బాల్, సత్యం, నర్సయ్య, బాలరాజు, మహేందర్ పలువురు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : తెలంగాణ ప్రజాసంఘాల ఐక్య వేదిక(టీమాస్ ఫోరం) జిల్లా ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ నర్సింహులు కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 93శాతం గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ నెల 29న భువనగిరిలో నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ ఏర్పాటు చేసిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యకాస నాయకులు చల్లూరి కుమార్, మైలారం లక్ష్మయ్య, ర్యాకల శ్రీశైలం, కొమురయ్య, నర్సింహ, వెంకటేశం పాల్గొన్నారు.

మట్టి గణపతులే మేలు : కిషోర్‌దాస్

యాదాద్రి రూరల్ : పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు మట్టి గణపతులే మేలని ప్రముఖ సినీ హాస్యనటుడు కిషోర్‌దాస్ అన్నారు. బుధవారం స్థానిక ఎస్వీఎన్ మాంటిస్సోరి హైస్కూల్‌లో మట్టి గణేశుడి విగ్రహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో మట్టి గణపతులకే పూజలు చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ గొట్టిపర్తి భాస్కర్, డైరెక్టర్ మాధురి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ16, సొరకాయ10, టమాట50, చిక్కుడు40, క్యాప్సికం40, మిర్చి(సన్న)30, మిర్చి(దొడ్డ)40, క్యారెట్54, క్యాబేజీ16, బెండ24, దొండ16, చామగడ్డ32, బీర30, కాకర30, ఆలుగడ్డ18, వంకాయ36, బీట్‌రూట్32, గోకర32, బీన్స్56, ఉల్లిగడ్డలు తెల్లవి-32, ఎర్రవి-28.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట
లక్ష్మి - నక్షత్రం

హరితహారంలో అందరూ భాగస్వాములు కావాలి

● మునిసిపల్ చైర్‌పర్సన్ లావణ్య

భువనగిరి టౌన్ : హరితహారంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మునిసిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య కోరారు. స్థానిక న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన హరితహారంలో ఆమె మొక్కలు నాటి మాట్లాడారు. భువనగిరిని గ్రీన్ టౌన్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి విధిగా ఒక మొక్క ను నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వెల్దుర్తి రఘునాథ్, కరస్పాండెంట్ మాదాసు సతీష్, ప్రిన్సిపాల్ సల్మా సిద్దిఖీ, ప్రమోదిత పాల్గొన్నారు.

హిందూత్వంపై దాడులను సహించం

● గోరక్షణకు చట్టపరిధిలో పోరాడుతాం
● గోరక్షా గర్జనలో ఎమ్మెల్యే రాజాసింగ్



గోరక్షా గర్జనలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజాసింగ్

భువనగిరి టౌన్ : దేశంలో హిందూత్వంపై దాడులు జరిగితే సహించేది లేదని, అందు కోసం ఎంతకైనా తెగించేందుకు హిందు యువత సిద్ధంగా ఉన్నారని హైదరాబాద్ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు.హిందు దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి భువనగిరిలో గోరక్ష గర్జనలో ఆయన మాట్లాడారు. గోవు కనిపించే దైవమని, గోరక్షణకు చట్ట పరిధిలో పోరాడుతామన్నారు. గోరక్షణపై సుప్రీం కోర్టు తీర్పును ప్రభుత్వాలు అమలు చేయాలని, వైఫల్యం చెందితే గోరక్షకులు నేరుగా రంగ ంలోకి దిగేందుకు సిద్ధమన్నారు. గోవును జాతీయ జంతువుగా గుర్తించాలనే డిమాండ్‌తో ప్రధాన మంత్రి, గవర్నర్, సీఎంకు ఉత్తరాల కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. త్వరలో అయోధ్యలో రామాలయ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్టు ఇందుకోసం దేశవ్యాప్తంగా 50లక్షల మంది తో ప్రత్యేక దళాన్ని సిద్ధం చేసినట్టు, రాష్ట్రం లో లక్ష మందితో దళాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు.రాజాసింగ్ కేసులకు, బెదిరింపులకు భయపడడని... గో, ధర్మ పరిరక్షణకు చావడానికైనా, చంపడానికైనా సిద్ధంగా ఉంటడన్నారు. దేశ రక్షణ అంటే సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టడం కాదని క్షేత్రస్థాయిలో దేశ సమగ్రతకు ఆటంకం కల్పిస్తున్న శక్తులపై పోరాడడమే నిజమైన దేశ భక్తుని లక్షణమన్నారు. శ్రీ పీఠాధిపతి గోదానంద స్వామి, సేవాలాల్ పూజారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాం మహరాజ్, శ్రీరామసేన జాతీయ అధ్యక్షుడు శ్రీరామ్ హిందు తరుగా మాట్లాడుతూ హిందు ధర్మ పరిరక్షణకు, మత మార్పిడిలకు వ్యతిరేకంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. ప్రముఖ న్యాయవాదులు రంగి రామకృష్ణ, ప్రతాప్ గోరక్షణ చట్టంపై అవగాహన కల్పించారు. ముందుగా యువకులు ఎమ్మెల్యేను ఊరేగింపుగా సమావేశస్థలికి తీసుకవచ్చారు. సమావేశంలో మునిసిపల్ చైర్ పర్సన్ సుర్వి లావణ్య, హిందు దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.రవీందర్‌రెడ్డి, రచ్చ సురేష్, సంయోజక కార్యదర్శి పబ్బోజు శ్రీనివాస్, వివిధ సంఘాల ప్రతినిధులు సోలిపురం శ్రీకాంత్ రెడ్డి, మదన్ గుప్తా , పోల శ్రీనివాస్ గుప్తా, అజయ్‌భాయ్, మంచుకంటి దనుంజయ్, నాయిని బుచ్చిరెడ్డి, కల్లూరి రామచంద్రారెడ్డి, లలిత్‌కుమార్, తాడూరి ప్రభాకర్, కర్రె ప్రవీణ్, పుల్ల శివశంకర్, ఉదయగిరి రాజశేఖర్ పాల్గొన్నారు.

పాత డిజైన్ ప్రకారమే ప్రాజెక్టు నిర్మించాలి

భువనగిరి రూరల్ : పాత డిజైన్ ప్రకారమే బస్వాపురం ప్రాజెక్టు నిర్మించాలని కోరుతూ ముంపునకు గురవుతున్న మండలంలోని బీఎన్.తిమ్మాపురం గ్రామ సర్పంచ్ ఎడ్ల సుశీల, సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి బుధవారం కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు వినతిపత్రం అందించారు. ప్రాజెక్టుకు తమ భూమికి సేకరిస్తే అన్ని సౌకర్యాలతో కొత్త గ్రామాన్ని నిర్మించాలని, భూములు కోల్పోయిన నిర్వాసితులకు ప్రస్తుత మార్కెట్ ధర చెల్లించాలని పేర్కొన్నారు. అదేవిధంగా నిర్వాసిత యువతకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

భువనగిరి రూరల్ : తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శులు నర్ల నర్సింగ్‌రావు, పడమటి జగన్మోహన్‌రెడ్డి, పట్టణ అధ్య క్షుడు చందా మహేందర్‌గుప్త మాట్లాడుతూ 1948 సెప్టెంబర్17న నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగిం దన్నారు. అనంతరం ఆర్డీవో ఎంవీ.భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అంది ంచారు. వినతిపత్రం అందించిన వారిలో ఎస్సీ మోర్చ జిల్లా అధ్య క్షుడు రావుల సత్తయ్య, మైనార్టీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఎండీ. మహమూద్, ప్రధాన కార్యదర్శులు కృష్ణాపురం బలరాం, బిట్టిపోలు శ్రీధర్, మాయ దశరథ, పంచేద్దుల బలరాం, వెల్దుర్తి రఘునాథ్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహాచారి, సుధాకర్, శ్రీశైలం, కపిల్ ఉన్నారు.

పేద రైతుల సంక్షేమమే సొసైటీ ధ్యేయం

భువనగిరి రూరల్ : పేద రైతుల సంక్షేమమే సొసైటీ ధ్యేయమని భువనగిరి పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి అన్నారు. మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన రైతు బిచ్చాల పెంటయ్య బుధవారం మృతిచెందగా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయ మందించారు. ఆపదలో ఉన్న రైతులకు అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల సుశీల, వైస్‌చైర్మన్ ఎల్లల జంగయ్య, డైరెక్టర్లు నోముల పరమేశ్వర్‌రెడ్డి, సింగిరెడ్డి నర్సిరెడ్డి, ఆంజనేయులు, సెక్రటరీ జగదీష్, సిబ్బంది, రైతులు ఉన్నారు.

యాదగిరి మృతికి పలువురి సంతాపం

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు, పాల సంఘం డైరెక్టర్ రాసాల యాదగిరి బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. యాదగిరి భౌ తికకాయాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు సందర్శించి ఎర్రజెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఏశాల అశోక్, ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.ఇమ్రాన్, నాయకులు రాఘవులు, రాములు, అయిలయ్య, పెంటయ్య, సాయి ఉన్నారు.

ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

భువనగిరి కలెక్టరేట్ : ఈ నెల 29న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న టీమాస్ ఫోరం ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని సీపీఐయం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పాండు పిలుపునిచ్చారు. భువనగిరిలో బుధవారం సభకు సంబందించిన పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షుడు బట్టుపల్లి అనురాధ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, నాయకులు దయ్యాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా టీమాస్ ఫోరం సభను విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల రాజు పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోరుకునే ప్రతి వ్యక్తి ఈ సభకు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి రూరల్ : గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల నర్సింహ , రాష్ట్ర సహాయ కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు కాసోజు నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరి రహదారి బంగ్లాలో బుధవారం వారు విలేఖరులతో మాట్లాడారు. గ్రామాలలో వెట్టి చాకిరి చేస్తు చాలిచాలని వేతనాలతో అర్థాకలితో అలమటిస్తున్న ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలి

భువనగిరి రూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. భువనగిరి మండలం చీమలకొండూర్ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన పార్టీ శిక్షణ తరగతులను ఆయ న ప్రారంభించి మాట్లాడారు. ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. పెద్ద నోట్లు రద్దు చేసి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. పారిశ్రామికవేత్తలకు, సంపన్న వర్గాలకు కేంద్ర ప్రభుత్వం తొత్తుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని విస్మరించిందన్నారు. వృత్తిదారులకు, పేదలకు కేటాయించిన నిధులను పక్కదారి పట్టిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొండమడుగు నర్సింహ, దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, ఎల్లయ్య, అంజయ్య, మల్లేశం, ఆంజనేయులు, బాలకృష్ణ, గునుగుండ్ల శ్రీనివాస్, అంజిరెడ్డి, కృష్ణ, రాములు పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు

దళితులకు కరువవుతున్న రక్షణ

భువనగిరి టౌన్ : దేశంలో దళితులకు రక్షణ కరువవుతోందని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అన్నంపట్ల కృష్ణ, సిరిపంగ స్వామి అన్నారు. భువనగిరిలో బుధవారం నిర్వహించిన వారు మాట్లాడారు. గోరక్షణ పేరిట దళితులపై దాడులు నిత్యకృత్యం అయ్యాయన్నారు. అనంతరం ఒమజెండాను ఎగురవేశారు. ఈ నెల 27,28 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న డిఎస్ఎంఎం జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో నాయకులు మన్నెరాజు, బి.వెంకన్న పాల్గొన్నారు.

సుప్రీం తీర్పుతో ముస్లిం మహిళలకు భద్రత

భువనగిరి టౌన్ : త్రిబుల్ తలాక్ చెల్లదంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ముస్లిం మహిళల జీవితాలకు రక్షణ కల్పిస్తుందని బీజేపీ మైనార్టీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.మహమూద్ అన్నారు. త్రిబుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ బీజేపీ మైనార్టీ మోర్చ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం బాణాసంచాలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహమూద్ మాట్లాడుతూ ఇప్పటికైనా ముస్లిం సమాజం మహిళలపై చూపుతున్న వివక్షతను మానుకోవాలన్నారు. ముస్లిం మహిళల రక్షణ కోసం ప్రధాని మోదీ ఇచ్చిన హామీని నిలుపుకున్నారన్నారు. కోర్టు తీర్పుపై ముస్లిం మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నర్ల నర్సింగ్‌రావు, జగన్మోహన్‌రెడ్డి, కార్యదర్శి నీలం రమేష్, పట్టణ అధ్యక్షుడు చందా మహేందర్‌గుప్త, చందుపట్ల నర్సింహారావు పాల్గొన్నారు.



బాణాసంచాలు కాలుస్తున్న బీజేపీ నాయకులు

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 24-8-2017

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ

ఇండేన్ ఆగస్టు16 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 16, సొరకాయ14, టమాట44, చిక్కుడు36, క్యాప్సికం34, గోకరకాయ22, మిర్చి (లావు)28, మిర్చి (సన్న)28, క్యారెట్40, క్యాబేజీ15, బీన్స్‌34, బెండకాయ20, దొండకాయ22, పొట్లకాయ16, చామగడ్డ28, కాకరకాయ20, బీరకాయ20, ఆలుగడ్డ16, ఉల్లిగడ్డ35, కీర18, ఉల్లిపొరక14, వంకాయ18.

(భువనగిరి రూరల్)

పట్టణ పారిశుధ్యానికి ప్రత్యేక చర్యలు

భువనగిరి టౌన్ : భువనగిరి పట్టణ పారిశుధ్యానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మునిసిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బస్తీల్లో చెత్త సేకరణ కోసం కొనుగోలు చేసిన 60 తోపుడు బండ్లను బుధవారం పారిశుధ్య కార్మికులకు అందించి మాట్లాడారు. ప్రతి కార్మికుడు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచి ంచారు. వినాయక చవితి నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ప్రతీ మండపం వద్ద పారిశుధ్య పనులు చేపడుతామన్నారు. వ్యర్థాలను రహదారులపై పారవేయకుండా చెత్త సేకరణ సిబ్బందికి అందిస్తూ నిర్వాహకులు కార్మికులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

సినిమాలు

భువనగిరి
ఓంకార్- నక్షత్రం
వసుంధర- ఫిదా
భద్రాద్రి - దర్శకుడు
కేజేఆర్- గౌతమనంద


కొనుగోళ్ల సందడి

● చవితికి ముస్తాబవుతున్న మండపాలు.. ● అలంకరణ సామాగ్రికి దుకాణాల్లో సందడి






యాదాద్రి, ఆంధ్రజ్యోతి : వినాయక విగ్రహాల ప్రతిష్ఠకు జిల్లా కేంద్రంతో పాటు హైదరాబాద్ నగర శివారుల నుంచి పెద్దఎత్తున కొనుగోళ్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు చౌటుప్పల్, మోత్కూరు, ఆలేరు, యాదగిరిగుట్ట, బీబీనగర్, రామన్నపేట, పోచంపల్లి, వలిగొండ పట్టణాల్లో వాడవాడలా వినాయక మండపాల ఏర్పాటుకు, నవరాత్రుల నిర్వహణకు యువజన, భక్త మండళ్లు పోటీ పడుతున్నాయి. భారీ వినాయకుల తయారీకి ముందస్తుగానే ఆర్డర్లుఇచ్చిన భక్త మండళ్లు.. వాటిని ప్రతిష్ఠంచడానికి మండపాలను సిద్ధం చేస్తున్నారు.




మినీ లోకం



డాక్టర్‌గారు థర్మామీటర్ పెట్టమన్నది నోట్లో..!!

ప్రకటనలపై పరిమితమైన ఉద్యగ నియామకాలు

భువనగిరి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలపై ప్రకటనలు ప్రచారాలకే పరిమితమైందని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.రాములు యాదవ్ అన్నారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన సంఘం జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన మూడున్నరేళ్ల కాలంలో 52నోటిఫికేషన్లు జారీ చేసి కేవలం 20వేల ఉద్యోగాలను మాత్రమే ప్రభుత్వం భర్తీ చేసి నిరుద్యోగులను మోసగించిందన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మారగోని నాగరాజు, రమేష్, మల్లేష్ పాల్గొన్నారు.

మహిళలకు స్వయం ఉపాధిపై నమ్మకం కల్పించాలి

యాదాద్రి రూరల్ : మహిళలకు స్వయం ఉపాధిపై ఎదిగేందుకు వారిలో నమ్మకం కల్పించాలని డీఆర్‌డీవో వెంకట్రావ్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బ్యాంకర్ల సామూహిక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్త్రీనిధి ద్వారా మహిళలు స్వయం ఉపాధితో అభివృద్ధి చెందడానికి రూ.50వేలు రుణ సౌకర్యం అందిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా 5600 మంది మహిళలకు రుణ సౌకర్యం కల్పించే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బ్యాంకులతో లింకేజీ ఉంటే లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేయకుండా సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రావు, గుట్ట ఎంపీడీవో సాంబశివరావు, పలు మండలాల ఎంపీడీవోలు, అధికారులు, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

యాదాద్రి రూరల్ : ఈ నెల 29న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న తెలంగాణ సామాజిక ప్రపజాసంఘాల ఐక్యవేదిక(టీ మాస్ ఫోరం) సదస్సును జయప్రదం చేయాలని ఫోరం రాష్ట్ర నాయకుడు అధ్యక్షుడు కల్లూరి మల్లేష్ పిలుపునిచ్చారు. గుట్టలో ఎస్‌కె.లతీఫ్ అధ్యక్షతన బుధవారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, తెలంగాణ సమాగ్రాభివృద్ధి కోరుతూ రాష్ట్రంలో ఆవిర్భవించిన టీ మాస్ ఫోరం జిల్లాలో ఏర్పడబోతుందని, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



విలేకరులతో మాట్లాడుతున్న భిక్షమయ్యగౌడ్

'ఓట్ల కోసం కుల రాజకీయాలు చేస్తున్న సీఎం కేసీఆర్'

ఆత్మకూరు(ఎం) : సీఎం కేసీఆర్ ఓట్ల కోసం కుల రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బూడిద భిక్షమయ్యగౌడ్ ఆరోపించారు. బుధవారం ఆయన మండలంలో విలేకరులతో మాట్లాడుతూ పథకాలు పెట్టి ప్రజలను మోసం చేయడంలో కేసీఆర్‌కే మొదటి స్థానం దక్కుతుందన్నారు. హైదరాబాద్‌లో రెడ్డి సంక్షేమ హాస్టల్ శంకుస్థాపన సందర్భంగా రాజా బహదూర్ స్టేడియంను పోలీస్ అకాడమీగా ఏర్పాటు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 2013 మార్చిలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ బహదూర్ స్టేడియాన్ని పోలీస్ అకాడమీగా ఏర్పాటు చేసిందన్నారు. కులాలవారీగా ఓట్ల సాధించుకోవడానికి సీఎం కేసీఆర్ అబద్ధాలు మాట్లాడుతన్నారని ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఎంప్లాయిస్‌ను 3950 పోస్టులు మంజూరైనట్టు చెప్పారని, ఈ పోస్టులకు సంబంధించిన జీవోలు కూడా విడుదల కాలేదన్నారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాస లక్ష్మారెడ్డి, మండల కార్యదర్శి కె.అనంతరెడ్డి, వర్కింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎం.సిద్ధలు, కె.హన్మంతు, గ్రామశాఖ అధ్యక్షుడు జె.నగేష్, ఎంపీటీసీ నర్సింహాచారి, ఎల్.శ్రీనివాస్, పి.మల్లేశం, వై.కిరణ్ పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

భువనగిరి టౌన్ : భువనగిరి పట్టణంలో గురువారం చేపట్టనున్న పలు అభివృద్ధి పనులలో ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొననున్నారు. రూ. 44లక్షల వ్యయంతో ఏరియా ఆసుపత్రి ఆవరణలో నిర్మించనున్న హోమియో ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తారు. మునిసిపల్ శాశ్వత కార్యాలయ భవన నిర్మాణ పనుల్లో కొనసాగింపుగా చేపట్టనున్న అదనపు పనులను ప్రారంభించనున్నారు. టీఎస్‌పీహెచ్‌బి చైర్మన్ కోలేటి దామోదర్‌తో కలిసి బస్టాండ్‌లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తారు.

సమగ్ర భూ సర్వేకు సహకరించాలి : జేసీ

బొమ్మలరామారం : సమగ్ర భూ సర్వేకు ప్రతిఒక్కరూ సహకరించాలని జేసీ రవినాయక్ కోరారు. మండలంలోని పైలెట్ గ్రామానికి ఎంపిక చేసిన బోయినిపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన భూ సమగ్ర సర్వే కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సమగ్ర భూ సర్వే ద్వారా ప్రతీ గ్రామంలో మొత్తం భూ వివరాలను కొలతల ప్రకారం పక్కా సరిహద్దులతో భూ సర్వే నిర్వహించి రికార్డులు రూపొందిస్తామన్నారు. అట్టి రికార్డులను ఆన్‌లైన్‌లో చేర్చడం జరుగుతుందన్నారు. భూ వివాదాలు కూడా ఈసమగ్ర భూ సర్వే ద్వారా పరిష్కారమయ్యే అవకాశముందన్నారు. పక్కా సరిహద్దులతో రైతులకు రికార్డులు అందిస్తామన్నారు. జిల్లాలోని మొట్టమొదటగా పైలెట్ గ్రామంలో ఎంపిక చేసిన బోయినిపల్లి గ్రామంలో 40సర్వే నంబర్‌తో కూడిన 610ఎకరాల భూమిని సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేస్తామన్నారు. భూ సర్వేలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా పకడ్బందీగా భూ సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం డిజిటల్ మీటర్లతో భూ కొలతలను కొలిచి సర్వే నంబర్ 1కి హద్దులు నాటించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయమ్మ, సర్పంచ్ కమిలి, ఏడి మధుసూదన్, ఆర్ఐ నర్సింహారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర సర్వేలో రికార్డులు పరిశీలిస్తున్న జేసీ రవినాయక్

కలెక్టర్ సుడిగాలి పర్యటన

యాదాద్రి రూరల్/ ఆలేరు : హరితహారంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆయా మండల, గ్రామాల్లో నాటిన ప్రతీ మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత నాటిన వారిదేనని కలెక్టర్ అనితారామచంద్రన్ పేర్కొన్నారు. బుధవారం ఆమె యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో, ఆలేరు మండలం శ్రీనివాసాపురం గ్రామంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన హరితహారం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప చ్చదనాన్ని పెంపునకు ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుకొచ్చి బాధ్యతాయుతంగా చేపట్టిన పనులు పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా 56వేల మొక్కలు నాటామని మధ్యలో ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో మొక్కలు నాటడానికి కొంత సమయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ మధ్యకాలంలో వర్షాలు కురువడంతో తిరిగి మొక్కలు నాటిస్తున్నామని, మొదటగా తీసుకున్న నిర్ణయం మేరకు లక్ష్యాన్ని అధిగమిస్తామని, నాటిన మొక్కలకు చుట్టు కంప వేయడానికి, ట్రీగార్డుల ఏర్పాటుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని, మహిళలు సైతం హరితహారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో వెంకట్రావ్, ఎంపీడీవో సాంబశివరావు, ఎంపీపీ గడ్డమీది స్వప్న, జడ్పీటీసీ కర్రె కమలమ్మ, సర్పంచ్ చంద్రగాని నిరోష, ఎంపీటీసీ కానుగు బాలరాజ్‌గౌడ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాలు, ఈజీఎస్ కూలీలు, డీఎఫ్‌వో శ్రీనివాస్, ఎక్సైజ్ శాఖ సీఏ మాధవరావు, ఎంపీపీ కె.అనసూయ, వైస్ ఎంపీపీ కిష్టయ్య, సర్పంచ్ రవి, ఉప సర్పంచ్ లత, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్

శారాజీపేట ప్రభుత్వ ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ

ఆలేరు : మండలంలోని శారాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ అనితారామచంద్రన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని శ్రీనివాసాపురంలో హరితహారంలో పాల్గొన్న ఆమె అనంతరం నేరుగా శారాజీపేటకు బయల్దేరి వెళ్లారు. ఆస్పత్రి పరిసరాలను, పారిశుధ్యాన్ని సమీక్షించడంతో పాటు ఆస్పత్రి ఆవరణలో హరితహారం ద్వారా నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలో జరుగుతున్న వైద్య సేవలను వైద్యాధికారి డాక్టర్ జ్యోతిబాయిని అడిగి తెలుసుకున్నారు.



భూసారం.. నిస్సారం

ఆంధ్రజ్యోతి పరిశీలన



భువనగిరి యాదాద్రి జిల్లాలో సేకరించిన మట్టినమూనాలు

భువనగిరి భూసార పరీక్షాకేంద్రంలో మట్టిని పరీక్షిస్తున్న ఏవో చంద్రకళ

- మట్టి మూటలిప్పని మినీ ల్యాబ్‌లు
- ప్రధాన పరీక్ష కేంద్రానికి చేరని నమూనాలు
- ఫలితాల కోసం ఎదురుచూస్తున్న రైతాంగం
- సమగ్ర రైతు సర్వేలో వ్యవసాయ సిబ్బంది నిమగ్నం
- భూసార పరీక్షల్లో తాత్సారం
- ఆందోళనలో అన్నదాత
- వర్షాల రాక ఓ కారణమే

(యాదాద్రి-ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ అర్బన్, నేరేడుచర్ల)

వ్యవసాయ భూముల్లో సారాన్ని లెక్కించేందుకు రెండేళ్లకు ఒకసారి చేపట్టే భూసార పరీక్షల ఫలితాలు నిస్సారమవుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బూడిదరంగు, నల్లరేగడి, ఎర్రచల్క భూములు విస్తరించి ఉన్నాయి. ఆయా భూముల్లో నిక్షిప్తమైన సారాన్ని లెక్కించేందుకు జరుగుతున్న భూసార పరీక్షల నిర్వహణ ప్రక్రియ మందగమనంలో సాగుతోంది. దీంతో గ్రామీణ ప్రాంత రైతాంగానికి సకాలంలో ఫలితాలు అందడంలేదు. ఫలితంగా వ్యవసాయ క్షేత్రాల్లో భూసార పరిరక్షణకోసం తీసుకోవాల్సిన కనీస జాగ్రత్తల విషయంలో రైతాంగంలో అవగాహన లోపిస్తోంది. ఖరీఫ్, రబీ పంటల సాగుకు ముందుగా ఫలితాలు అందకపోవడంవల్ల సంప్రదాయ పద్ధతిలో ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులను రైతులు వినియోగిస్తున్నారు. భూసారాన్ని పెంచేందుకు అవసరమయ్యే రసాయన పోషకాలను ఏస్థాయిలో ఉపయోగించాలో తెలియక రాబడిని కోల్పోయి రైతాంగం ఆర్థికంగా చితికిపోతోంది.



మిర్యాలగూడ భూసార పరీక్ష కేంద్రం

● నమూనాల సేకరణలో నిర్లక్ష్యం

గ్రామీణ ప్రాంత రైతుల్లో నూతన వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, భూసర పరీక్షలు, చీడపీడల నివారణ తదితర అంశాలపై అవగాహన పెంచేందుకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణాధికారులు పనిచేస్తున్నారు. ఏఈవోల సేవలను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం ప్రతి ఐదువేలమంది రైతులకు ఒక ఏఈవోను నియమించింది. వీరంతా గ్రామాల్లోని రైతులను భూసార పరీక్షలు చేయించుకునేందుకు చైతన్యపర్చాల్సినప్పటికీ అలాంటి చర్యలను క్షేత్రస్థాయిలో మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు.

● మట్టిమూటలు విప్పని మనీల్యాబ్‌లు

భూసారపరీక్ష కేంద్రాలను సేవలను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధపడింది. క్షేత్రస్థాయిలో పనిచేసే విస్తరణాధికారులకు భూసార పరీక్షల నిర్వహణ బాధ్యతలను అప్పగిస్తూ అవసరమైన పరికరాలను సరఫరాచేశారు. ఈఏడాది నల్లగొండ జిల్లావ్యాప్తంగా 22,121 నమూనాలు సేకరించి భూసారపరీక్షలు నిర్వహించాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. అందులో జిల్లాలో ఏర్పాటు చేసిన 103 మినీల్యాబ్‌ల ద్వారా 15,450 నమూనాలు పరీక్షించి ఫలితాలను ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఈ ప్రక్రియ పూర్తిస్థాయిలో అమల్లోకి రాలేదు. కొన్ని మండలాల్లో మినీల్యాబ్‌లకు వచ్చిన మట్టినమూనా మూటలను విప్పని పరిస్థితి కనిపిస్తోంది. మిర్యాలగూడలోని ప్రధాన కేంద్రంలో నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన మండలాలనుంచి వచ్చిన శ్యాంపిల్స్‌ను పరీక్షిస్తారు. అయితే నల్లగొండ జిల్లాలోని మూడు డివిజన్లనుంచి 11,018 నమూనాలు పంపించాల్సి ఉంది. ఇప్పటివరకు కేవలం 1,860 నమూనాలు మాత్రమే ల్యాబ్‌కు చేరాయి. 650 నమూనాలను పరీక్షించి నివేదికను ఆన్‌లైన్‌లో నమోదుచేశారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో 22,121 నమూనాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 70 మినీల్యాబ్‌ల ద్వారా 7,650 నమూనాల పరీక్షలు పూర్తిచేయాలి. రెండు జిల్లాల్లోనూ మినీల్యాబ్‌ల ద్వారా ఇప్పటి వరకు చేపట్టిన భూసార పరీక్షలు రెండంకెల సంఖ్య దాటలేదు. సూర్యాపేట జిల్లానుంచి మిర్యాలగూడ ల్యాబ్‌కు 14,471 నమూనాలు చేరాల్సినప్పటికీ కేవలం 1200 మాత్రమే పరీక్షల నిమిత్తం సమర్పించగా 200 నమూనాలు పరీక్షలు పూర్తిచేసి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చారు. భూసార పరీక్షలకోసం సేకరించడంలో గ్రామస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దీంతో నిర్దిష్ట లక్ష్యం నెరవేరకపోగా, ప్రధాన కేంద్రానికి సకాలంలో మట్టినమునాలు చేరడం లేదు. దీంతో రైతులకు భూసార పరీక్షల ఫలితాలు అందని ద్రాక్షలా మారాయి. కాగా, జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన మినీల్యాబ్‌లలో ఫర్నీఛర్, కరెంట్ సౌకర్యం, సరిపడా గదులు లేకపోవడంతో పరికరాల వినియోగం కష్టతరంగా మారిందని ఏఈవోలు చెబుతున్నారు.

● నల్లగొండ జిల్లా..

మినీల్యాబ్‌లు - 103
భూసార పరీక్షల లక్ష్యం- 15,450
ఇప్పటి వరకు పూర్తిచేసినవి - 186

● సూర్యాపేట జిల్లా..

మినీల్యాబ్‌లు - 70
భూసార పరీక్షల లక్ష్యం- 7,650
ఇప్పటి వరకు పూర్తిచేసినవి - 68

● మిర్యాలగూడ ప్రధాన కేంద్రంలో..

● నల్లగొండ జిల్లా టార్గెట్ - 11,018
ల్యాబ్‌కు చేరిన శ్యాంపిల్స్ - 1860
పరీక్షలు పూర్తయినవి - 650
● సూర్యాపేట జిల్లా టార్గెట్ - 14,471
ల్యాబ్‌కు చేరిన శ్యాంపిల్స్ - 1200
పరీక్షలు పూర్తయినవి - 200



నేరేడుచర్లమినీ భూసార కేంద్రం ల్యాబ్

సూర్యాపేట జిల్లాలో..

సూర్యాపేట జిల్లాలో మొత్తం ఈ ఏడాది 22,121 శాంపిల్స్ తీసుకోవాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు 13,438 నమూనాలు తీసుకున్నారు. సూర్యాపేటలో ఉన్న భూసార పరీక్షా కేంద్రం పనిచేయకపోవడంతో నల్లగొండ, మిర్యాలగూడలలో భూసార పరీక్షలు చేయించేవారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో భూసరా పరీక్షల లక్ష్యం నెరవేరలేక పోయింది. ప్రభుత్వం కొత్తగా మినీల్యాబ్‌లు ఏర్పాటు చేసింది. భూమిలో ఉన్న రసాయనాలను గుర్తించి వాటికి తగిన విధంగా రైతులు ఎరువుల వాడకం చేసేందుకు భూసార పరీక్షలు ప్రభుత్వం యేటా నిర్వహిస్తుంది.

సూర్యాపేట జిల్లాలో 51 మినీ ల్యాబ్‌లు

సూర్యాపేట జిల్లాలో 51 మినీ భూసార పరీక్షా ల్యాబ్‌లు ఏర్పాటుచేశారు. ప్రతి మండలకేంద్రంలో ఈ ల్యాబ్‌లు పనిచేస్తాయి. విస్తరణాధికారులున్న మండలాల్లో ప్రతి విస్తరణాధికారికి ఒక ల్యాబ్ ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. జిల్లాలో 71క్లస్టర్లు ఏర్పాటు చేశారు. క్లస్టర్‌లో ఉన్న ఎకరాల ఆధారంగా విస్తరణాధికారులు భూసార పరీక్షలకు మట్టి సేకరిస్తారు. జిల్లాలో మొత్తం వ్యవసాయ విస్తరణాధికారులు 60 మంది ఉన్నారు.

సాగుభూమిలో రసాయనాల పరిమాణం ఎకరాకు కిలోగ్రాముల్లో..

రసాయన	కనిష్ఠస్థాయి	ప్రస్తుతం	గరిష్ఠస్థాయి
నైట్రోజన్	112	86	224
భాస్వరం	10	32.5	24
పొటాషియం	58	210	136
సల్ఫర్	10	18	22

యాదాద్రి జిల్లాలో...

యాదాద్రి భువనగిరి జిల్లాలోని 16 మండలాల్లో దాదాపు 2లక్షల 10వేల మంది రైతులున్నారు. సాగు విస్తీర్ణం 6లక్షల ఎకరాల వరకు ఉంటుంది. జిల్లాలో 2016-17 సంవత్సరంలో 14,479 వ్యవసాయ క్షేత్రాలనుంచి మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించి రైతులకు సాయిల్ హెల్త్‌కార్డులు అందజేశారు. వీరు దీని ప్రకారం ఆ భూమి సారం, పోషక విలువ లోపాలు తెలుసుకుని సుస్థిర వ్యవసాయ పద్ధతులు అనుసరించడానికి అవకాశం ఏర్పడింది. ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని 16మండలాల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది 13,782 మట్టి నమూనాలను సేకరించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా.. ఇప్పటివరకు కేవలం 682 మట్టి నమూనాల పరీక్షలు మాత్రమే పూర్తిచేశారు. భూసార పరీక్షలకు క్షేత్రస్థాయిలో తగిన సదుపాయాలు లేకపోవడం.. వ్యవసాయ సిబ్బంది సమగ్రరైతు సర్వే పనుల్లో పూర్తిగా నిమగ్నమై ఉండటం కారణంగా భూసార పరీక్షలు ముందుకు సాగడంలేదు. అయితే అధికారులు మాత్రం ఈ ఏడాది మట్టి నమూనాల లక్ష్యాలను మార్చి 2018వరకు పూర్తిచేసి రైతులకు అందజేస్తామని అంటున్నారు. కురుస్తున్న వర్షాలతో కొంత ఇబ్బంది పడుతున్నామని పేర్కొంటున్నారు.

జిల్లాలో ఒక భూసార పరీక్షా కేంద్రం.. 68 మినీల్యాబ్‌లు

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒక భూసార పరీక్షా కేంద్రం, మరో 68 మినీ ల్యాబ్‌లు ఉన్నాయి. జిల్లాకేంద్రంలో పూర్తిస్థాయి భూసార పరీక్షా కేంద్రం కార్యకలాపాలు నిర్వహిస్తోంది. అదేవిధంగా జిల్లాలోని 68 వ్యవసాయ క్లస్టర్లలో మినీ ల్యాబ్‌లను ఏర్పాటుకు ప్రతిపాదించారు. ప్రతి వ్యవసాయ క్లస్టర్‌లో వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారి భూసార పరీక్షలకు మినీల్యాబ్‌ల ద్వారా తాము సేకరించిన మట్టి నమూనాల పరీక్షలు నిర్వహించి.. వాటి ఫలితాలను రైతులకు అందజేయాల్సి ఉంటుంది. అయితే జిల్లాలో వ్యవసాయ శాఖ 68 క్లస్టర్ల ఏర్పాటు చేసినప్పటికీ.. జిల్లాలో 47 మంది ఏఈవోలు మాత్రమే పనిచేస్తున్నందున, జిల్లాలో 53 వ్యవసాయ విస్తరణాధికారుల పోస్టులకుగాను ఆరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదే విధంగా 22మంది వ్యవసాయ అధికారులకుగాను 18మంది మాత్రమే పనిచేస్తుండగా.. నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఆన్‌లైన్‌లో నిక్షిప్తం



కేంద్రానికి వచ్చిన మట్టి నమునాలను శాస్త్రీయపద్ధతిలో పరీక్షిస్తున్నాం. అనంతరం వచ్చిన ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం. మొత్తం 11 రకాల పరీక్షలను గతంలో కంటే భిన్నంగా చేపడుతున్నాం. రైతులకిచ్చిన రిజిస్ట్రేషన్ నెంబర్ ఆధారంగా ఆన్‌లైన్‌లో భూసార ఫలితాలు తెలుసుకోవచ్చు.

- శాంతి నిర్మల, భూసారపరీక్ష కేంద్రం, ఏడీఏ, మిర్యాలగూడ

అవగాహన పెంచాలి



భూసార పరీక్షలకోసం గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన మినీల్యాబ్‌ల సేవలను రైతులకు వివరించాలి. భూసార పరీక్షలతో కలిగే లాభాలను వివరించడం వలన రైతుల్లో ఆసక్తి పెరుగుతుంది. అధికారులు అవగాహన సదస్సులు ఏర్పాటు చే యాలి. అధికారులు పరీక్షల ఫలితాలను సకాలంలో అందిస్తే ప్రయోజనం ఉంటుంది.

- వనం సత్యనారాయణ, రైతు, శెట్టిపాలెం

తగిన సిబ్బంది లేకనే..



భూసార పరీక్షలు చేయాల్సి ఉండగా ఈ సీజన్‌కు సమగ్ర సర్వే పనులు జరుగుతున్నందున పూర్తిస్థాయిలో పని పూర్తి చేయలేక పోయాం. 5వేల ఎకరాలకు ఒక విస్తరణాధికారి ఉండాలి. దాదాపుగా ప్రతి మండలానికి నలుగురు చొప్పున ఖచ్చితంగా ఉండాలి. కానీ నేరేడుచర్ల మండలంలో ఒక్కరు మాత్రమే ఉన్నారు.

- వ్యవసాయాధికారి శ్రీనివాస్(నేరేడుచర్ల)

పని ఒత్తిడితో ఇబ్బంది



సమగ్ర రైతు సర్వే పనులు ఒత్తిడి కారణంగా భూసార పరీక్షలు చేయలేక పోయాం. ఇటీవల కురుస్తున్న వర్షాలు భూసార పరీక్షలకు అనుకూలంగా లేవు. దీంతో కొంత ఆలస్యం జరిగింది. తడి మట్టి భూసార పరీక్షలకు పనికిరాదు. పొడి మట్టి కావాల్సి ఉంది. ఖరీఫ్ ప్రారంభం కావడంతో సమస్యగా ఉంది.

- స్వప, వ్యవసాయ విస్తరణాధికారి, నేరేడుచర్ల

కాలుష్యంపై ఉద్యమం

కాలుష్య కాసారంగా మారిన మూసీ నది



- కాలుష్యకారక పరిశ్రమలపై ఊపందుకుంటున్న ప్రజా ఉద్యమాలు
- యాజమాన్యాల ఉక్కిరిబిక్కిరి

చౌటుప్పల్ టౌన్ : కాలుష్యకారక కెమికల్ పరిశ్రమల(బల్క్ డ్రగ్)పై ప్రజా ఉద్యమాలు ఊపందుకుంటుండడంతో యాజమాన్యాలు ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. వాయు, జల, శబ్ధ కాలుష్యాలను వెదజల్లుతున్న కెమికల్ పరిశ్రమలతో రైతులు, నివాస ప్రాంత ప్రజలు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థ రసాయన పదార్థాలను బహిరంగ ప్రదేశాలలో పారబోస్తుండడంతో పరిసర ప్రాంతాలు, పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోంది. పచ్చని వ్యవసాయ భూములు మాడిపోతున్నాయి. గడ్డి సైతం మొలకెత్తని విపత్కర పరిస్థితులు నెలకొంటున్నాయి. మరికొన్ని పరిశ్రమల ఆవరణలో వెయ్యి, రెండు వేల అడుగుల లోతు వరకు పెద్ద సైజు బోర్లు వేసి వ్యర్థ రసాయన జలాలను అందులోకి పంపింగ్ చేస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. ఈ నీటితో వ్యవసాయం చేస్తే పంటలు మాడిపోతున్నాయి. దీనికి తోడు పరిశ్రమల నుంచి వెలువడుతున్న వాయు కాలుష్యంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దర్గంధం ఆవరిస్తోంది. రాత్రి వేళల్లో పరిశ్రమల పొగ గొట్టాల నుంచి వెలువడే విష తుల్య వాయువులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులతో విసిగిపోయిన రైతులు, ప్రజలు ఉద్యమాల బాట పట్టారు.

జిల్లాలో పరిస్థితి...

యాదాద్రి భువనగిరి జిల్లాలో చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లి, బొమ్మలరామారం, బీబీనగర్ మండలాల్లో సుమారు 150 వరకు చిన్న, పెద్ద కెమికల్ పరిశ్రమలు ఉన్నాయి. చౌటుప్పల్, బొమ్మలరామారం మండలాల్లోనే ఈ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. రాజధాని శివారు ప్రాంతంలో ఉన్న ఈ పరిశ్రమలకు వ్యర్థ రసాయనాలను మూసీ నదిలో కలిపేందుకు అనువుగా ఉంటుంది.

మూసీ నదిలో...

జిల్లా నుంచి పారుతున్న మూసీ నది వ్యర్థ రసాయనాలకు ఆలవాలంగా మారింది. పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థ రసాయనాలను ట్యాంకర్ల ద్వారా రాత్రి వేళ మూసీ నదిలో కలుపుతున్నారు. చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని ఒక కెమికల్ పరిశ్రమ యాజమాన్యం ఇటీవల వ్యర్థరసాయనాలను మూసీలో కలిపేందుకు వెళ్తుండగా గమనించిన పోలీసులు వెంబడించి హయత్‌నగర్ మండలంలో ట్యాంకర్‌ను పట్టుకున్నారు. ఈ సంఘటనపై పీసీబీ కేసు నమోదు చేసింది. కేసుల సంఘటనలు అటు పెడితే మూసీలో వ్యర్థ రసాయనాలు కలుపుతున్న వైనం మాత్రం యథేచ్ఛగా సాగుతోంది. వ్యర్థ రసాయనాలను పారబోసేందుకు కొంతమంది ట్యాంకర్లను కొనుగోలు చేశారు. తక్కువ ఖర్చుతో పరిశ్రమల యాజమాన్యాలు వ్యర్థ రసాయనాలను పారబోసే ప్రక్రియను గ్రామాల్లోని అనుకూల వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ట్యాంకర్లను అడ్డగించిన రైతులపై దాడులు చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి.

వ్యవసాయ భూముల్లో వ్యర్థాల పారబోత

వ్యవసాయ భూముల్లో పారబోస్తున్న వ్యర్థ రసాయనాలతో భూమి కొంత భాగం మాడిపోతుంది. కొంత కాలం వరకు పంటలు పండడం కాదుగదా.. పిచ్చిమొక్కలు సైతం మొలకెత్తని పరిస్థితి నెలకొంటోంది. లోయలు, జనసంచారం లేకుండా నిర్మానుష్యంగా ఉండే ప్రాంతాలను ఎంచుకొని వ్యర్థరసాయనాలను ట్యాంకర్ల ద్వారా పారబోస్తుంటారు. గడ్డిలో కలిసి ఉన్న వ్యర్థాలను తిన్న మూగ జీవాలు మృత్యువాత పడిన సంఘటనలు కూడా ఉన్నాయి.

ముందు ఇలా రెక్కీ నిర్వహిస్తారు...

వ్యర్థ రసాయనాలను పారబోసేందుకు రెండు, మూడు రోజుల ముందుగా ట్యాంకర్ల లీజుదారులు కొన్ని ప్రాంతాలను ఎంచుకొని రెక్కీ నిర్వహిస్తారు. ఆయా ప్రాంతాలపై అవగాహన చేసుకుంటారు. ఏ ప్రాంతం అనువుగా ఉంటుందో ఖచ్చితమైన నిర్ధారణకు వస్తారు. ట్యాంకర్ వెళ్లే సమయంలో ఆ రూట్‌లో ముందుగానే కొంతమందిని నిఘా కోసం నియమిస్తారు. సెల్ ఫోన్ ద్వారా ట్యాంకర్ డ్రైవర్‌కు ఎప్పటికప్పుడు తగిన సమాచారాన్ని చేరవేస్తుంటారు. ముందు అనుకున్న ప్రకారం నిర్ణీత ప్రదేశంలో వ్యర్థ రసాయనాలను వదులుతారు. ఎవరైనా అడ్డు పడితే డబ్బులు ఇవ్వడానికి ప్రయత్నిస్తారు. వినకుంటే దాడులు చేస్తారు.

ట్రీట్‌మెంట్ ప్లాంట్లతో అధిక వ్యయం

వాస్తవానికి కెమికల్ కంపెనీల నుంచి వెలువడే వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుద్ధి చేయాలి. కానీ అది ఖర్చుతో కూడుకున్న ఆనం కావడంతో ఏ పరిశ్రమ కూడా అలా చేయకుండా బహిరంగంగా వ్యర్థాలను వదులుతోంది. కెమికల్ పరిశ్రమలలో ఉత్పత్తిని బట్టి నిర్ణీత వ్యర్థ రసాయనాలను శుద్ధి చేసేందుకు హైదరాబాద్‌లోని జీడిమెట్ల ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో అనుమతి ఉంటుంది. కానీ నిబంధనల కంటే ఎక్కువగా ఉత్పత్తి చేయడం, దీంతో వ్యర్థరసాయనాలు ఎక్కువగా రావడం జరుగుతుంది. లెక్కలకు రాని ఉత్పత్తులతో వచ్చే వ్యర్థ రసాయనాలను ప్రభుత్వానికి తెలియకుండా ఇలా బయటి ప్రాంతాల్లో పారబోస్తుంటారు. అదే పరిశ్రమలో సొంతంగా ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టుకోవచ్చు. కానీ వ్యర్థ రసాయనాలను శుద్ధి చేసేందుకు ఎక్కువ వ్యయం జరుగుతుంది. దీంతో పరిశ్రమల యాజమాన్యాలు అడ్డదారులు తొక్కుతున్నాయి.

ఉద్యమాల బాట

కెమికల్ పరిశ్రమలతో సంభవిస్తున్న దుష్పరిణామాలతో తీవ్రమైన ఇబ్బందులకు గురియవుతున్న ప్రజలు ఉద్యమాల బాటపట్టారు. చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లి మండలాలలో ప్రజా ఉద్యమాలు ఉధృతంగా సాగుతున్నాయి. దోతిగూడెం శివారులోని హెజెలో కెమికల్ పరిశ్రమ వద్ద గత నెల 12 న నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణను అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో రైతులు, ప్రజలు మూకుమ్మడిగా అడ్డుకున్నారు. ఈ సంఘటన పెద్ద సంచలనాన్ని సృష్టించింది. అదే విధంగా కాలుష్యకారక కెమికల్ పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చౌటుప్పల్ మండలంలోని తంగడపల్లి, జైకేసారం, ఆరెగూడెం, ధర్మాజిగూడెం, మందోళ్లగూడెం, ఎస్.లింగోటం తదితర గ్రామాల్లోని రైతులు, ప్రజలు కలెక్టర్, ఆర్డీవోలకు వినతి పత్రాలు సమర్పించారు. ఎస్.లింగోటం శివారులో నిర్మాణం జరుగుతున్న వీణ కెమికల్ పరిశ్రమ పనులను స్థానికులు అడ్డుకున్నారు. ఈ సంఘటనపై పోలీస్‌స్టేషన్‌లో పరిశ్రమ యాజమాన్యం ఫిర్యాదు చేసింది. దీంతో గ్రామస్థుల్లో తీవ్ర ఆగ్రహం నెలకొంది.





హెజెలో కంపెనీ విస్తరణ ప్రజాభిప్రాయ సేకరణలో ఆందోళన చేస్తున్న గ్రామస్థులు (ఫైల్)

పరిశ్రమపై న్యాయపోరాటం చేస్తాం



చౌటుప్పల్ మండలం తంగడపల్లి శివారులోని పరిశ్రమలపై కోర్టులో పిటిషన్ వేసి న్యాయ పోరాటం చేస్తాం. పరిశ్రమ వెదజల్లుతున్న కాలుష్యాన్ని భరించలేకపోతున్నాం. పీసీబీ అధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా కనీస చర్యలు తీసుకోవడం లేదు. ఇక న్యాయపోరాటమే చేయాలని నిర్ణయించాం.

- బాల్యం వెంకటాచలపతి, న్యాయవాది, చౌటుప్పల్

తప్పుడు పత్రాలతో కెమికల్ పరిశ్రమ నిర్మాణం



ఎస్.లింగోటంలో తప్పుడు పత్రాలతో వీణ కెమికల్ పరిశ్రమను నిర్మాణం చేస్తున్నారు. ఈ పరిశ్రమను నిలిపివేయాలని కలెక్టర్, ఆర్డీవోలకు వినతిపత్రాలు అందజేసిన ఎలాంటి పలితం లేదు. ఇప్పటికే ఉన్న పరిశ్రమలు వెదజల్లుతున్న వాయు, జల కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవా లేని పక్షంలో పరిశ్రమ నిర్మాణ పనులను అడ్డుకుంటాం

- బొడిగె ఆనంద్ గౌడ్, రైతు, ఎస్.లింగోటం

కలుషితమైన పీసీబీ



పరిశ్రమల యాజమాన్యాలు ఇచ్చే మామూళ్లకు కక్కుర్తిపడి కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వ్యర్థరసాయనాలతో పర్యావరణం దెబ్బతింటోంది. ఇదే పరిస్థితి మరి కొంత కాలం కొనసాగితే గ్రామాలు ఖాళీ చేయవలసివస్తుంది. పరిశ్రమల కాలుష్యంపై ఉద్యమాలు సాగిస్తున్నాం. అంతిమ విజయం ప్రజలదే...

- కాయితీ రమేష్ గౌడ్,వైస్ ఎంపీపీ, చౌటుప్పల్

మేలు కంటే కీడే ఎక్కువ



కెమికల్ పరిశ్రమలతో మేలు కంటే కీడు ఎక్కువగా జరుగుతోంది. కెమికల్ పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యం, వ్యర్థ రసాయనాలతో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. చౌటుప్పల్ ప్రాంతం మరో పటాన్ చెరువుగా మారబోతోంది. కాలుష్యాలతో ప్రాణ కోటికి ప్రాణాంతకంగా మారింది. కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి.

- చిల్కూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ, చౌటుప్పల్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మహిళా భవన నిర్మాణ పనులు ప్రారంభం

చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ చేస్తున్న కృషి అభినందనీయమని సర్పంచ్ బొంగు లావణ్య జంగయ్య గౌడ్‌అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో రూ. 5లక్షల నిర్మించనున్న మహిళా భవనం నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బొడ్డు ఉపేంద్ర, దండ అరుణ్ కుమార్, మనుకుంట్ల పద్మావతి, ఎండి బాబా షరీఫ్, బత్తుల విప్లవ్ కుమార్, కాసోజు గోవర్ధన్, పోలోజుజ్యోతి, గోశికహైమావతి,గోశిక శ్రీవిద్య, పేరేపల్లి పుష్పలత, ముటుకుల్లోజు నీరజ, ప్లిలలమర్రి పార్వతి, దాచేపల్లి లక్ష్మిలు పాల్గొన్నారు.

వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి

● తహసీల్దార్ యాదయ్య

వలిగొండ: వినాయక పండుగను ప్రశాంతమైన వాతావర ణంలో జరుపుకోవాలని తహసీల్దార్ భీంపాక యాదయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలో తహ సీల్దార్ కార్యాలయంలో శాంతి సంఘం సమావేశా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ డీజెలు, సౌండ్ బాక్స్‌లు పెట్ట వద్దని, ఒక వేళ మైక్ సెట్ పెట్టాలనుకుంటే పోలీసుల అనుమతులు తీసుకోవాల న్నారు. నిమజ్జనాన్ని అక్కాచెల్లల చెరువు వద్ద తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ డి. వెంకటేశ్వర్లు, ఆర్‌ఐ నర్సింహారెడ్డి, పీస్ కమిటీ సభ్యులు రాచకొండ కృష్ణ, శ్రీనివాస్, సమద్, రషీద్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్: పర్యావరణ పరిరక్షణకై మట్టి వినాయకులను ప్రతిష్టించాలని సీఐ నవీన్‌కుమార్ కోరారు. బుధవారం వాసవివనిత క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మట్టి వినాయకులను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ బొంగు లావణ్య జంగయ్య గౌడ్, అధ్యక్షురాలు పాలడుగు రజిత, మంచి కంటి ప్రమీల, మరియాల చంద్రమౌళి, మమత, లక్ష్మి, వాణి, ధనలక్ష్మి, కావ్య, శైలజ, సంగీత, భాగ్య, రమ, వెంకటమ్మలు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయంలోని ఉద్యోగులకు మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ వంగూరి పాండు, ప్రిన్సిపాల్ యుగందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మట్టి వినాయకుల విగ్రహాలు పంపిణీ చేస్తున్న కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు

రామన్నపేట: మునిపంపుల గ్రామమంతటికి ఒకే ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్థులు తీర్మానం చేసిన విషయం విధితమే. ఈ మేరకు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో పలు పార్టీల నాయకులు, గ్రామస్థులు బుధవారం సమావేశమయ్యారు. అభయాంజనేయ స్వామి దేవాలయంలో మట్టి విగ్రహాని నిలిపి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణ పరిరక్షణకు తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పూర్వం గ్రామం మొత్తంలో ఒకే విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో పూజలుచేసేవారమని, ఇలాంటి పద్ధతిని మునిపంపుల గ్రామ ప్రజలు ఏకమై విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కూనూరు రాములమ్మ రవి కుమార్, ఉప సర్పంచ్ యాదాసు యాదయ్య, ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వర చారి, యాదయ్య, పద్మారెడ్డి, రచ్చ లక్ష్మణ్, శేషాద్రి, లక్ష్మి నర్సు, శ్రీను, చంద్రశేఖర్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా నర్సింహ

చౌటుప్పల్ రూరల్: తెలంగాణ పంచాయతీ రాజ్ జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా తాళ్ల సింగారం సర్పంచ్ సుర్వి నర్సింహగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి, కన్వీనర్ మెంటపల్లి పురుషోత్తం రెడ్డిలు ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా నర్సింహగౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులకు, సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ గీత సెల్ జిల్లా కో-కన్వీనర్‌గా ఆనంద్ గౌడ్

వలిగొండ: మండల పరిధిలోని లింగ రాజుపల్లి గ్రామానికి చెందిన బొడిగె ఆనంద్ గౌడ్ బీజేపీ గీత సెల్ జిల్లా కో-కన్వీనర్‌గా తనను ఎన్నుకున్నట్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

జిల్లా జాయింగ్ కన్వీనర్‌గా భిక్షమయ్య

చౌటుప్పల్: భారతీయ జనతా పార్టీ గీత సెల్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా ఎస్.లింగోటం గ్రామానికి చెందిన లోడె భిక్షమయ్యగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు ఆదేశాలను జారీ చేశారు.

దళిత మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శ్రీనివాస్

రామన్నపేట: బీజేపీ దళిత మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికిచెందిన నల్ల శ్రీనివాస్‌ను నియమిస్తూ బీజేపీ దళిత మోర్చ రాష్ట్ర అధ్య క్షుడు వేముల అశోక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

కల్లు గీతను పరిశ్రమగా గుర్తించాలి

వలిగొండ: కల్లు గీతను పరిశ్రమగా గుర్తించాలని గీత పని వారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి పబ్బు వీర స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 29న జిల్లా కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అయిలి సత్తయ్య, జిల్లా సహాయ కార్యదర్శి గాజుల యాదగిరి, పబ్బు యాదగిరి, సీపీఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, సల్వాద్రి రవీందర్, భీమగాని వెంకటేశం, బొడిగె సుదర్శన్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రామన్నపేట: గ్రామాల్లో గీత కార్మికులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని గీత పని వారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి పబ్బు వీర స్వామి, జిల్లా అధ్యక్షుడు అంబలి సత్తయ్యలు అన్నారు. బుధవారం రామన్నపేటలో జరిగిన మండల స్థాయి గీత పనివారాల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బాలగోని మల్లయ్య, యాదయ్య, వెంకటయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

సంస్థాన్‌నారాయణపురం: 2017-18 సంవత్సరానికి గాను ఎస్టీకి సంబంధించిన లబ్ధిదారులకు స్వయం ఉపాధి కల్పించుటకు ఆర్థిక సహాయం మంజూరుచేయూ పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో సరస్వతి తెలిపారు. మండలానికి స్వయం ఉపాధి యూనిట్లు 27, వ్యవసాయ అనుబంధ యూనిట్లు 16, పశుగణాభివృద్ధి యూనిట్లు 12 మంజూరయ్యిన్నట్లు ఆమె తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు సెప్టెంబర్ 15ను లోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులను సంబంధిత ధృవపత్రాలతో ఎంపీడీవో కార్యాలయంలో అందించాలన్నారు.

వైద్యశిబిరం

చౌటుప్పల్ రూరల్: పట్టణ కేంద్రంలోని అమ్మానాన్న అనాధాశ్రమంలో బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వహకులు గట్టు గిరి మాట్లాడుతూ ఆశ్రమంలో మానసిక వికలాంగుల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని, తక్షణమే ప్రభుత్వం ప్రత్యేక హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని కోరారు.

విద్యాభివృద్ధికి దాతల చేయూత అభినందనీయం


స్టేజీని ప్రారంభిస్తున్న నల్లగొండ డీఈవో చంద్రమోహన్

సంస్థాన్‌నారాయణపురం: విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న చేయూత నందించడం అభినందనీయమని నల్లగొండ డీఈవో వై. చంద్రమోహన్ అన్నారు. మండలంలోని పుట్టపాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గజం రాములు రాంబాయమ్మల జ్ఞాపకార్థం, మనుమరాలు సాయి నైసా జ్ఞాపకార్థం నిర్మించిన స్టేజీని బుధవారం ఆయన ప్రారంభిం చారు. విద్యార్థులకు కావాల్సిన వైట్ మార్కర్ బోర్డులకు గాను అవసరమైన రూ. 50వేలు సాయి నైసా తల్లిదండ్రులు గజం మురళి, మమతలు పాఠశాల హెచ్ఎం పి. శేఖర్‌లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లగొండ కళమ్మ, ఎంపీటీసీ సామల మల్లేశం, ఎస్ఎంసీ చైర్మన్ జి. ఉమా శంకర్, డీసీఎం ఎస్ డైరెక్టర్ రాపోలు దత్త గణేష్, హైమావతి, సంతోష్ కుమారి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

భూదాన్‌పోచంపల్లి: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ తడ్క లతావెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన హరితహారంలో భాగంగా 100 ట్రీగార్డులను పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఆధ్వర్యంలో పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ చిట్టిపోలు శ్రీనివాస్, సీఈవో శ్రీనివాస్, వైస్ చైర్మన్ సూరపల్లి రమేష్, డైరెక్టర్లు బోగ విజయ్‌కుమార్, నోముల రఘు, చిక్క విష్ణు, కర్నాటి పాండు, కెవిటి బాలసుబ్రహ్మణ్యం, రాపోలు వేణు, గుండు మధు, జనరల్ మేనేజర్ రాంబాబు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో దివీస్ భాగస్వామ్యం అభినందనీయం

చౌటుప్పల్ టౌన్: తెలంగాణ హరితహారంలో దివీస్ సంస్థ భాగస్వామ్యం కావడం అభినందనీయమని ఎంపీడీవో రజిత అన్నారు. ఆర్డీవో, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో నాటిన మొక్కలకు దివీస్‌సంస్థ రూ. 2.10లక్షల విలువల ట్రీగార్డులను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో శేషాద్రి, లక్ష్మి, బికెకె చౌదరి, ధనుంజయరావులు పాల్గొన్నారు.


ట్రీగార్డులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ తడ్క లతావెంకటేష్

విశ్వ బ్రాహ్మణుల నిరసన ర్యాలీ

చౌటుప్పల్ టౌన్: విశ్వ బ్రాహ్మణులను కించపరుస్తూ టీవీ 9 చేసిన ప్రకటనలకు వ్యతిరేకంగా విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సం ఘం ఆధ్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో బొల్లోజు రవి కుమార్, విను కొండ శ్రీనివాస చారి, మారయ్యాచారి, మురళీ .దర్, కూరెళ్ల రమాచారి, పోలోజు వెంకట రమణ, మండలోజు భిక్షమచారి, దాసోజు భిక్షమచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

రామన్నపేట: ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పోచబోయిన మల్లేశం కోరారు. బుధవారం మండలంలోని జనంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం రాధకిషన్, ఎస్ఎంసీ చైర్మన్ పి. సుమిత, దామోదర్, మల్లేశం, జానా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆటల్లోను రాణించాలి: ఎంఈవో

రామన్నపేట: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పై ఆసక్తి చూపి మంచి క్రీడాకారులుగా తయారు కావాలని ఎంఈవో ఎస్. దుర్గయ్య కోరారు. బుధవారం రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 14ఏళ్ల నుంచి 17ఏళ్ల బాలురకు వాలీబాల్, కోకో, కబడ్డీ సెలక్షన్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం జోసెఫ్ కుమార్, రేణుక, రఘువీర్ సింగ్, శ్రీనయ్య, మణి, నాగరాజు, మేఘరాజు, శోభ, పాల్గొన్నారు.

త్రినిటీ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని వినతి

చౌటుప్పల్ టౌన్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన త్రినిటీ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు తుపాకుల ముత్యాలు కోరారు. ఈ మేరకు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం అందదేశారు. కార్యక్రమంలో బొల్లోజు సందీప్, సాయి, పవన్, అరుణ్ కుమార్, శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారుల సంక్షేమమే ఇండియన్ బ్యాంక్ ధ్యేయం

చౌటుప్పల్ టౌన్: ఖాతాదారుల సంక్షేమమే ఇండియన్ బ్యాంక్ ధ్యేయమని బ్యాంక్ మేనేజర్ నరేష్ అన్నారు. ఇండియన్ బ్యాంక్ 111వ సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. ్యక్రమంలో రాజు, మదన్‌మోహన్, నర్సింహా, ముత్యాలులు పాల్గొన్నారు.

మహా.. గణపతిం భజే..



గణనాథుడికి ప్రియమైన పాలవెల్లి

● పండ్లు, పూలతో పందిరి అలంకరణ



వినాయకుడు పర్యావరణ ప్రేమికుడే కాదు... భక్తుల ప్రేమికుడు కూడా... తనను కొలిచేవారు సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వినాయకుడు ఎప్పుడూ కాంక్షిస్తాడట. అందుకే గణేష చతుర్థి రోజున తనకు పండ్లతో అలంకరించిన పాలవెల్లి కట్టమని రుషుల ద్వారా చెప్పించాడని పురాణాల్లో ఉంది. ఆరోగ్య కారణాలను దృష్టిలో పెట్టుకుని ఈ కాలంలో దొరికే పండ్లను తినమన్నారు. అయితే మనం ఆయా పండ్లను ఎంత వరకు తెచ్చుకుని తింటామో తెలియదు. దీనికి ఆర్థిక పరిస్థితి సహకరించాలి. అందుకే వాటిని తన పూజకు తెచ్చుకోమని, కనీసం తన పూజ ద్వారా అయిన ఈ పండ్లను తింటారని వినాయకుడు రుషుల ద్వారా మనకు చెప్పించాడని, పురాణాల్లో ఉంది. తాత్వికంగా చూసినప్పుడు పాలవెల్లి అంతరిక్షానికి సంకేతం. దానికి కట్టిన పండ్లు గ్రహాలు, నక్షత్రాలకు సంకేతం. ఇలా చేస్తే మనకు ఉన్న గ్రహదోషాలు పోయి శాంతి కలుగుతుంది.

-కోదాడ/కోదాడ రూరల్/అనంతగిరి

- 'గజ' అన్న శబ్దంలో 'గ' అంటే 'గతి'. 'జ' అంటే 'జన్మ' అన్న అర్థాలున్నాయి. గతి తప్పకుండా జన్మనిచ్చే గజ ముఖాన్ని మనం పూజించడం ఆచారం. శ్రీ విద్యార్ణవ తంత్రం 15విధాల గణపతులను, శారదా తిలకం 50 విధాల గణపతులను, ఆగమ శాస్త్రాలు 21 విధాల గణపతులను వివరించాయి.
- యోగ సాధకులకు వినాయకుడు పరబ్రహ్మ.. వర్తకులకు నాట్యాచారుడు.. భాగవతులకు నాట్యమూర్తి.. విద్యార్థులకు విద్యాధిపతి.. ప్రజలకు సంకట హారుడు.. ఉపాసకులకు ఉపాస్య దైవం.
- యోగ శాస్త్ర ప్రకారం.. మన శరీరం షట్చక్ర సమన్వితం. ఈ ఆరు చక్రాల్లో మొదటిది 'మూలాధార' చక్రం. దానికి అధిపతి గణపతి. అందుకే అన్ని పూజల్లో గణపతిని పూజించడం ఆచారం.

- గణపతి మూలాధార స్థితుడు. మూలాధారం పృథీతత్వం. అందుకే మట్టి గణపతిని పూజిస్తాం. మూలాధార చక్ర దళాలు ఎరుపు రంగులో ఉంటాయి. అందుకే గణపతికి ఎర్రని వస్త్రాలు ధరింపజేయడం సంప్రదాయం.
- గణేశ ఖండంలోని కృద ఖండంలో గణేశుడు నాలుగు యుగాల్లో ఉన్నట్లు ఉంది. భాద్రపద శుద్ధ చతుర్థి నాడు పగలు కానీ, బహుళ శుద్ధ చవితి నాటి రాత్రి కానీ గణపతిని పూజించినట్లయితే ఇష్టార్థసిద్ధి కలుగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి.
- సమస్త దేవతలను పూజించిన ఫలం దక్కాలంటే మొదట వినాయకుడ్ని పూజించాలి. గరికలో ఆరోగ్య ప్రయోజనాలతోపాటు ఆధ్యాత్మిక ప్రయోజనాలు దాగి ఉన్నాయి. దేవతా మూలికగా పేరెన్నికగన్న గరికలో 9రకాలున్నాయి. సంస్కృతంలో అర్చక పుష్పం అని పిలువబడే గరికతో విఘ్నేశ్వరుడిని పూజిస్తే సమస్త దోషాలు, విఘ్నాలు తొలగుతాయి. గరిక సూర్య భవవానుడికి ప్రీతికరం. అందుకే ఆయన అనుగ్రహంలో ఆరోగ్యం ప్రాప్తిస్తుందని పండితులు చెబుతున్నారు.

వినాయక చవితి ఎలా జరుపుకోవాలంటే...!




ఉదయం 5గంటలకు లేవాలి. పూజా మందిరం శుభ్రపరుచుకోవాలి. గడపకు పసుపు కుంకుమ పూయాలి. గుమ్మానికి తోరణాలు కట్టుకోవాలి. పూజా మందిరంలో ముగ్గులు వేసుకోవాలి. తలస్నానం చేయాలి. ఆకు పచ్చ రంగు వస్త్రాలు ధరించడం సంప్రదాయం. పట్టు వస్త్రాలైతే మరీ మంచిది. పూజా మందిరంలోని పటాలను గంధం, కుంకుమతో అలంకరించాలి. కలశంపై ఆకు పచ్చరంగు వస్త్రం ఉంచాలి. బంకమట్టితో చేసిన వినాయకుడ్ని ప్రతిష్ఠించుకోవాలి. పసుపు, బియ్యం కలిపి అక్షితలు తయారు చేసుకోవాలి. కలువ పువ్వులు, బంతిపువ్వులతో పూజ చేయాలి. అలంకరణకు చామంతి పూలు వాడాలి. ఉండ్రాళ్ల నైవేద్యంగా ఉంచాలి. బూరెలు, గారెలు సమర్పించ వచ్చు. వెలక్కాయ నివేదించాలి. గణపతి అష్టోత్తరం పారా యణం చేయాలి. సంకటనాశన గణేషస్తోత్రం చేయాలి. గణపతి సహస్రనామం జరిపించాలి. గణపతి జపం మరీ ముఖ్యం. కాణిపాకం, అయినవల్లి వినాయకుడ్ని దర్శించుకుంటే పుణ్యం. గణపతి ధ్యాన శ్లోకం చేయాలి. హస్త నక్షత్రం, బాద్రపద శుద్ధచవితి. ఉదయం 12గంటల లోపు పూజ పూర్తి చేయాలి. కంచు దీపాలు వెలిగించాలి. వత్తుల సంఖ్య ఏడు ఉండాలి. పంచహారతి ఇవ్వాలి. నుదుట విభూది ధరించాలి. ఓం గం గణపతయే నమః జపానికి రుద్రాక్ష మాల వాడాలి. మెడలో స్పటిక మాల ధరించాలి. మాలకు గణపతి ప్రతిమ ఉండాలి. పంచామృతాలతో అభిషేకం చేయాలి. ఉత్తరం దిక్కుకు తిరిగి పూజ చేయాలి.

సాక్షాత్తు అగ్ని స్వరూపుడైన అనిలాసురుడనే భయంకరమైన రాక్షసుడు దేవతలను భస్మీపటలం చేయడానికి వస్తుండగా, బాల గణేశుడు పర్వతమంత ఎత్తు ఎదిగి మింగడంతో ఒళ్లంతా మంటలు పుట్టాయి. ఆ మంటలు భరించలేక బాల గణేశుడు నేలపై పడి దొర్లసాగాడు. ఆ బాధలు తగ్గించడానికి ఇంద్రుడు గణేశుడి శిరస్సుపై అమృతమయమైన చంద్రుణ్ణి ఉంచాడు. బ్రహ్మదేవుడు సిద్ధి, బుద్ధి అనే కన్యలను రప్పించాడు. విష్ణుమూర్తి తన చేతిలోని చల్లటి కమలం ఇచ్చాడు. వరుణుడు చల్లటి వర్షం కురిపించాడు. శివుడు తన సర్పాన్ని గణేశుడి ఉదరానికి చుట్టాడు. ఇంతజేసినా గణేశుడి మంటలు చల్లారలేదు. ఆ సమయంలో 88వేల మంది మునులు ప్రతిఒక్కరూ 21పచ్చటి గరికలు గజాననుడి శిరస్సుపై ఉంచారు. అప్పుడు గణేశుడి దేహం చల్లారి శాంతిని పొందింది. 'ఈ రోజు నుంచి నాకు గరికలు సమర్పించే వారికి కొన్ని వేల యజ్ఞాలు, వ్రతాలు, దానాలు, తీర్థయాత్రలు చేసిన పుణ్యఫలం వస్తుంది' అని గణేశుడు సెలవిచ్చాడు.

> **"విఘ్నాంధకార సూర్యాయ మహాదేవాయతే నమః" అంటూ ఏ కార్యం మొదలు పెట్టినా ప్రథమంగా విఘ్నేశ్వరుడిని ధ్యానించడం అనే ఆచారం భూ లోకంలోనే కాదు దేవలోకం లోనూ ఉంది. వేదా లకు ఆది స్వరూపమైన 'ఓంకార' రూపమే గణపతి. గణపతి.. బృహస్పతి.. బ్రాహ్మణస్పతి.. ఈ మూడు గణపతి వాచకాలే. వేద మంత్రాలే గణాలు.. బ్రాహ్మణములు.. వాటికి అధిపతి గణపతి. పంచభూ తాలకు సంకేతం గణపతి.**
>
> **- నల్లగొండ/మోత్కూరు**



వినాయక చతుర్థి రోజు గరికపత్రంలో గణపతిని పూజచేసి.. ఆ తర్వాత బెల్లం నైవేద్యంగా పెట్టి పూజచేసి విశిష్ట ఫలితాలు పొంద వచ్చు. గరికతో వినా యకుడితోపాటు దుర్గాదేవిని పూజిస్తే మరింత మంచిది. గరిక మాలను విఘ్నే శ్వరుడికి సమర్పిస్తే అనుకున్న కార్యాలు దిగ్విజయమ వుతాయి. వినాయక చతు ర్థికి 21 పత్రాలతో పూజ చేసినా వినాయకుడికి ఎంతో ఇష్టమైనది ఈ దుర్వార పత్రమే (గరికె). దీంతో పూజ చేసేవారిని గణపతి అనుగ్రహం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. వినాయ కుడి వద్ద పూజ చేసిన గరికను బీరువాల్లో, నగదు భద్రపర్చే ప్రాంతాల్లో ఉంచితే ఆర్థిక ఇబ్బందులు రావు.



ఔషధీపతియైన చంద్రుడికి ఒళ్లంతా మూలికలే ! 16కళలున్న చంద్రుడిలో 21 ఔషధీ పత్రాలను ఎంచుకుని గణపతి తనకు పూజ చేయమన్నాడు. గణపతికి 21 సంఖ్య ప్రియమైనది. అందుకే ఆయనను 21విధాల పత్రాలతో, 21విధములైన గరికలతో పూజించాలని ఆచారం విధించారు. 21 సంఖ్యలో కుడుములు, ఉండ్రా ళ్ల నైవేద్యంగా సమర్పిస్తారు. మంగళవారం గణపతికి ఇష్టమైన రోజు. కుడిపైపు తొండము తిరిగిన వినాయకుడు శీఘ్ర ఫలదాయకుడు. విఘ్నేశ్వరుడు ఏక వింశతి వ్రతపూజలో గరికను ఎక్కువగా ఇష్టపడతాడు. కారణం గరిక భూమిలో విస్తరిస్తుంది. గరికతో గణేశుడని పూజిస్తే వంశాభివృద్ధి జరగుతుంది.

అథ ఏకవింశతి వ్రత పూజ

1. ఓం సుముఖాయ నమః - మాచీ పత్రం పూజయామి

మాచీపత్రం (మాచీప్రతి)



ఇది దద్దుర్లు, తలనొప్పి, వాతనొప్పులు, కళ్ల సంబంధిత వ్యాధులు, చర్మ సంబంధిత వ్యాధులు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

2. ఓం గణాధిపాయ నమః - బృహతీపత్రం పూజయామి

బృహతీపత్రం (వాకుడాకు)



ఇది దగ్గు, జలుబు, జ్వరం, అజీర్తి, మూత్రవ్యాధులు, నేత్ర వ్యాధులు నయం చేయడానికి, దంత దావణానికి ఉపయోగపడుతుంది.

3. ఓం ఉమాపుత్రాయ నమః - బిల్వపత్రం పూజయామి

బిల్వపత్రం (మారేడు)



ఇది జిగట విరేచనాలు, జ్వరం, మధుమేహం, కామెర్లు, నేత్ర వ్యాధులు, శరీర దుర్గంధం తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

4. ఓం గజాననాయ నమః - దూర్వాయుగ్మం పూజయామి

దూర్వాయుగ్మం(గరిక)



ఇది గాయాలు, చర్మ వ్యాధులు, దద్దుర్లు, మూత్రంలో మంట, ముక్కు సంబంధిత వ్యాధులు, ఉదర సంబంధిత వ్యాధులు, ఆర్శ మొలల నివారణకు ఉపయోగపడుతుంది.

5. ఓం హరసూనవే నమః - దత్తూరపత్రం పూజయామి

దత్తూరపత్రం (ఉమ్మెత్త)



ఇది సెగ గడ్డలు, పైన వాపు, చర్య వ్యాధులు, పేను కొరుకుడు, శరీర నొప్పులు, శ్వాసకోస వ్యాధులు, రుతు వ్యాధుల నివారణకు ఉపయోగపడుతుంది. ఇది విషయం కాబట్టి జాగ్రత్తగా ఉపయోగించాలి.

6. ఓం లంబోధరాయ నమః - బదరీపత్రం పూజయామి

బదరీపత్రం (రేగు)



ఇది జీర్ణకోశ వ్యాధులు, రక్త సంబంధ వ్యాధులు, చిన్న పిల్లల వ్యాధుల నివారణకు, రోగ నిరోధక శక్తి పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.

7.ఓం గుహాగ్రజాయ నమః - అపామార్గ పత్రం పూజయామి

అపామార్గపత్రం (ఉత్తరేణు)



ఇది దంత దావణానికి, పిప్పి పన్ను, చెవిపోటు, రక్తంకారడం, ఆర్శమొలలు, ఆణెలు, గడ్డలు, అతి ఆకలి, జ్వరం, మూత్రపిండాల్లో రాళ్ల కరిగించడానికి ఉపయోగపడుతుంది.

8. ఓం గజకర్ణాయ నమః - తులసీపత్రం పూజయామి

తులసీపత్రం (తులసి)



ఇది దగ్గు, జలుబు, జ్వరం, చెవి పోటు, పన్నునొప్పి, తుమ్ములు, చుండ్రు, అతిసారం, గాయాలు తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ముఖ సౌందర్యం, వ్యాధి నిరోధక శక్తి పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.

9. ఓం ఏకదంతాయ నమః -చూతపత్రం పూజయామి

చూతపత్రం (మామిడి)



ఇది రక్త విరోచనాలు, చర్మ వ్యాధులు, ఇంటి లోని క్రిమికీటకాల నివారణకు ఉపయోగపడుతుంది.

10. ఓం వికటాయ నమః - కరవీరపత్రం పూజయామి

కరవీరపత్రం (గన్నేరు)



ఇది కణుతులు, తేలు కాటు, విష కీటకాల కాటు, దురద, కళ్ల సంబంధిత వ్యాధులు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

11. ఓం భిన్న దంతాయ నమః - విష్ణు క్రాంత పత్రం పూజయామి

విష్ణుక్రాంతపత్రం (విష్ణు క్రాంత)



ఇది జ్వరం, కఫం, పడిశం, దగ్గు, ఉబ్బసం తగ్గించడానికి, జ్ఞాపకశక్తి పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.

12. ఓం వటవే నమః - దాడిమీపత్రం పూజయామి

దాడిమీపత్రం (దానిమ్మ)



ఇది విరోచనాలు, అతిసారం, దగ్గు, కామెర్లు, ఆర్శ మొలలు, ముక్కు నుంచి రక్తం కారడం, కళ్ల కలకలు, గొంతునొప్పి, చర్మ వ్యాధులు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

13. ఓం సర్వేశ్వరాయ నమః - దేవదారుపత్రం పూజయామి

దేవదారుపత్రం (దేవదారు)



ఇది అజీర్తి, పొట్ట సంబంధిత వ్యాధులు, కంటి సంబంధిత వ్యాధులు తగ్గించ డానికి ఉపయోగపడుతుంది.

14. ఓం ఫాలచంద్రాయ నమః - మరవకపత్రం పూజయామి

మరువకపత్రం (మరువం)



ఇది జీర్ణశక్తి పనితీరుని పెంచి ఆకలి పెంపొందించడానికి, జుట్టు రాలడం, చర్మ వ్యాధులు తగ్గించడానికి ఉపయోగపడుతుంది. సువాసనకు ఉపయోగపడుతుంది.

15. ఓం హిరంబాయ నమః - సింధు వారపత్రం పూజయామి

సింధువారపత్రం (వావిలి)



ఇది జ్వరం, తలనొప్పి, కాళ్ల నొప్పులు, గాయాలు, చెవిపోటు, చర్య వ్యాధులు, మూర్ఛవ్యాధి, ప్రసవం తర్వాత వచ్చే ఇబ్బందులు తొలగించడానికి ఉపయో గపడుతుంది.

16. ఓం శూర్ప కర్ణాయ నమః - జాజీపత్రం పూజయామి

జాజీపత్రం (జాజి ఆకు)



ఇది వాతనొప్పులు, జీర్ణాశయం వ్యాధులు, మలాశయం వ్యాధులు, నోటి పూత, దుర్వాసన, కామెర్లు, చర్య వ్యాధులు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

17. ఓం సురాగ్రజాయ నమః - గండకీపత్రం పూజయామి

గండకీకపత్రం (దేవ కాంచనం)



ఇది మూర్ఛ వ్యాధి, కఫం, పొట్ట, సంబంధిత వ్యాధులు, నులిపురుగుల నివారణకు ఉపయోగపడుతుంది. దీని ఆకులు ఆహారంగా కూడా ఉపయోగిస్తారు.

18. ఓం ఇభవక్త్రాయ నమః - శమీపత్రం పూజయామి

శమీపత్రం (జమ్మి ఆకు)



ఇది కఫం, మూల వ్యాధి, కుష్ఠు వ్యాధి, అతిసారం, దంత వ్యాధులు నివారించడానికి ఉపయోగుపడుతుంది.

19. ఓం వినాయకాయ నమః - అశ్వర్థపత్రం పూజయామి

అశ్వత్థపత్రం (రావి ఆకు)



ఇది మల బద్ధకం, కామెర్లు, వాంతులు, మూత్ర వ్యాధులు, జ్వరం, నోటిపూత, చర్మ వ్యాధులు నివారించడానికి ఉపయోగపడుతుంది. జీర్ణశక్తిని మెరుగుపర్చడానికి, జ్ఞాపక శక్తి పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.

20.ఓం సుర సేవితాయ నమః (అర్జునపత్రం పూజయామి)

అర్జునపత్రం (తెల్ల మద్ది)



ఇది చర్మ వ్యాధులు, కీళ్ల నొప్పులు, మలాశయ దోషాలు, గుండె జబ్బులు నివారించడానికి ఉపయోగపడుతుంది.

21.ఓం కపిలాయ నమః (అర్కపత్రం పూజయామి)

అర్కపత్రం (తెల్ల జిల్లేడు)



ఇది చర్మ వ్యాధులు, సెగ గడ్డలు, కోరింత దగ్గు, దంత శూల, విరోచనాలు, తిమ్మిర్లు, బోధకాలు, వ్రణములు తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

వినాయక ఆకారం ఓంకారానికి సంకేతం



పర్యావరణ మిత్రుడు బొజ్జ గణపయ్య శరీరాకృతిపై ఎన్నో రకాల చర్చలు, అభిప్రాయాలు, తత్వార్థ వివరణలు, కథలు ప్రచారంలో ఉన్నాయి. వినాయకుడి ఆకారం దేవనాగరి లిపిలో 'ఓం' (ప్రణవం)ను పోలి ఉంటుందని చరిత్ర చెబుతుంది. ఓంకార రూపంలో రకరకాల ఆకృతుల్లో కొలువైన వినాయకుడి బొమ్మలు మనకు కనిపిస్తాయి. గణపయ్య శరీరం, వినియోగించే వాహనం, ఆయుధం అన్నీ ఒక్కో సంకేతాన్ని ఇస్తాయి.

1. **తొండం :** ఓంకారానికి సంకేతం
2. **తల :** జ్ఞానానికి, యోగానికి చిహ్నం
3. **శరీరం :** మాయకు, ప్రకృతికి నిదర్శనం
4. **చేతిలో పరుశువు :** అజ్ఞానాన్ని ఖంచడానికి
5. **చేతిలో పాశము :** విఘ్నాలు కట్టిపడేసే సాధనం
6. **విరిగిన దంతం :** త్యాగానికి సూచన
7. **మాల జ్ఞాన :** సముపార్జన సాధనం
8. **పెద్ద చెవులు :** మ్రొక్కులు వినే కరుణకు
9. **పొట్టపై నాగ బంధము :** శక్తికి, కుండలికి సంకేతం
10. **ఎలుక వాహనం :** అన్ని జీవులు పట్ల సమభావానికి నిదర్శనం

> **"గజాననం భూత గణాధిసేవితం కప్సిత జంబూఫల సారభక్షణం ఉమా సుతం శోకవినాశకారణం నమామి విఘ్నేశ్వర పాద పంకజం". ఇది మహాగణపతి పూజలో గణపతి ధ్యానశ్లోకం. గణపతికి వెలగ (కపిత్థ), నేరేడు(జంబూ) పండ్లు ఇష్టమని దీని అర్థం. అందుకే కార్యసిద్ధికి లక్ష్మీకటాక్షానికి చేసే గణపతి హోమాల్లో వెలగ పండు గుజ్జును వేస్తారు. వినాయక చవితినాడు కూడా గణపతికి సమర్పించే 21రకాల పండ్లలో వెలగ తప్పనిసరి. వెలగపండులేని వినాయక చవితిని ఊహించలేం. గణపతికి ప్రీతికరమైన వెలక్కాయలు పాలవెల్లి అలంకారం గానూ నైవేద్యంగానూ పెట్టడం అనాదిగా వస్తున్న ఆచారం. అయితే అంతకుమించిన ఔషధ గుణాలెన్నో అందులో దాగున్నాయి. అందుకే ఈ పూజా ఫలం... అమృత తుల్యం అంటుంటారు.**
>
> **- భూదాన్‌పోచంపల్లి**

పూజా ఫలం .. అమృత తుల్యం

ఉడ్ యాపిల్, మంకీ యాపిల్, కర్డ్ ఫ్రూట్.. ఇలా ఇంగ్లీష్‌లో చాలా పేర్లే ఉన్నాయి. ఏనుగులు వీటిని ఎంతో ఇష్టంగా తింటాయి. కాబట్టే నేమో ఎఫెంట్ యాపిల్ అనీ అంటారు. వినాయక చవితి మొదలుకుని వేసవి వరకూ ఇవి విరవిగా లభిస్తాయి. మిగిలిన పండ్ల మాదిరిగా కాకుండా కొబ్బరికాయలా దీన్ని కూడా పగుకొట్టి తినాల్సిందే.

వగరు రుచి !


'నోట్లో పచ్చి వెలక్కాయ పడ్డట్లు' అంటుంటారు. ఎందుకంటే బాగా వగరుగా ఉండే దీని గుజ్జు గొంతు దిగడం చాలాకష్టం. అయినప్పటికీ దీంతో చేసే పెరుగు పచ్చడి, పప్పుకూర రుచి చూడాల్సిందే. పండిన గుజ్జు అయితే మంచి వాసన వస్తూ తీపి పులుపు కలిపిన రుచితో ఉంటుంది. దీన్ని బెల్లం లేదా తేనె అద్దుకుని తింటారు. కొబ్బరిపాలు కలుపుకుని మలయాళీలు అల్పాహారంగా తింటారు. ఇండోనేషియన్లు, మిక్కిలి పండిపోతే జ్యూస్‌లూ, జామ్‌లూ చేస్తుంటారు. వేసవిలో నిమ్మకాయ షర్బత్‌లా ఈ జ్యూస్ దాహార్తిని తీరుస్తుంది.

పోషక భరితం

మిగిలిన పండ్లలో మాదిరిగానే ఇందులోనూ పోషకాలకు లోటు లేదు. 100గ్రా.. వెలగపండు గుజ్జు నుంచి 140 క్యాలరీలు వస్తాయి. 31గ్రా. పిండిపదార్థాలు, 2గ్రా.. ప్రోటీన్లు, బీటా కెరోటిన్, థైమీన్, రిబోఫ్లోవిన్, నియాసిస్, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, ఆక్సాలిక్, మాలిక్, సిట్రిక్ ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయి. అందుకే ఇది అనేక వ్యాధుల నివారణలో ఔషధంగా పనిచేస్తుంది. ఆయుర్వేద వైద్యంలో వాంతులు, విరేచనాలు, జ్వరం, మలబద్ధకం వంటి వ్యా ధులకు ఈ పండే మంచి మందు. వాస్కోడిగామా బృందందకారి కలరా, డయేరియాలతో బాధపడుతుంటే ఈ పండ్ల గుజ్జునే మందుగా ఇచ్చారట.



ఔషధాల వెలగపండు



- వెలగపండు గుజ్జు జీర్ణశక్తికి ఎంతో మంచిది. రక్తహీనత లేకుండా చేస్తుంది. గుజ్జుతో చేసిన జ్యూస్‌ను 50మి.గ్రా.. తీసుకుని గోరువెచ్చని నీళ్లలో కలిపి తాగితే రక్తశుద్ధికీ మంచిదే.
- ఆగకుండా ఎక్కిళ్లు వస్తుంటే ఈ పండు జ్యూస్ తాగిస్తే తగ్గుతాయి.
- అలసట, నీరసం ఆవహించినప్పుడు గుజ్జులో కాస్త బెల్లం కలిపి తింటే శక్తి వస్తుంది.
- మూత్రపిండాల సమస్యతో బాధపడేవారు తరుచూ ఈ పండ్లు తింటే సమస్యలు తగ్గుముఖం పడుతాయి. రాళ్లు కూడా తొలగిపోతాయి.
- బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉండటం వల్ల కాలేయ సమస్యలను నివారిస్తుంది. హృద్రోగులకూ మంచిటానిక్‌లా పనిచేస్తుంది.
- స్త్రీలు ఈ పండ్ల గుజ్జు క్రమం తప్పకుండా తినడం వల్ల రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు దరిచేరవు.
- వెలగపండు గుజ్జు వీర్యవృద్ధికి తోడ్పడుతుంది. ఈ పండుకి 21రకాల బ్యాక్టీరియాతో పోరాడే శక్తి ఉంది. నోటిపుండ్లను తగ్గిస్తుంది. పొట్టలో పేరుకున్న గ్యాస్‌నీ తొలగిస్తుంది. నరాలకు ఉత్తేజాన్నీ, శక్తిని ఇస్తుంది.

పండే కాదు : పండే కాదు.. ఈ చెట్టు బరడూ, పూలూ, వేళ్లు, ఆకులూ అన్నీ ఔషధ భరితమే. కానీ, వినాయకుడికి ఎంతో ప్రీతికరమైన వెలక్కాయని కేవలం పూజాఫలంగా చూస్తామే తప్ప అమృత తుల్యమైన దాని ఔషధ గుణాల్ని అంతగా పట్టించుకోం. ఆహారంలో భాగంగా చేసుకోవడానికి ప్రయత్నించం. అందుకే ఇవి చవితి సమయంలో మాత్రమే మార్కెట్లో సందడి చేస్తుంటాయి. కానీ, వేసవి వరకూ దొరుకుతూనే ఉంటాయి. మరి ఇప్పటికైనా ఈ చెట్లను చేను గట్లపై బీడు పొలాల్లోనూ వేద్దాం.. వెలగపండ్ల రుచుల్నీ ఆస్వాదిద్దాం !

'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017'విజేత?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2017కి గాను 'మాలతి చందూర్' సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ఠ సేవలందించి నందుకు 'మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017'కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహార్

3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్విమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన 'అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ' నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. 'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017' పురుషుల సింగిల్స్ విజేత?
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వొనిమిర్ దుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెండర్ డి) ఎమ్మాస్టోన్

8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్దిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే 'వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017'కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మంధన(క్రికెట్)

15. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017'కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హాంగ్జే(చైనా)

16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని 'సద్భావన దివస్'గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన 'నావికా సాగర్ పరిక్రమ' ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్‌ఎస్‌వి తరిణి
బి) ఐఎన్‌ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్‌ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్‌ఎస్‌వి తలాష్

18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం 'సాంస్కృతిక రథాన్ని' ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. 'నికోలాయ్ కుదాషెవ్' ఇటీవల ఏ దేశం తరఫున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్తాన్ డి) ఇజ్రాయెల్

20. భారత్‌లో పాకిస్తాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సోహైల్ మహమ్మద్ డి) రియాల్ పరీఫ్

21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మీవిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. 2017కిగాను 'స్పానిష్ సూపర్ కప్' ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రీమియర్ క్లబ్ డి) రివర్స్ ప్లేటో క్లబ్

23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని 'పోలియో రహిత దేశం'గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్తాన్

24. 'అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018'కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేధోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. హిందుస్తాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. ఇటీవల విడుదలైన 'ఇండియా ఎట్ 70; స్నాప్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్' పుస్తక రచయిత?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృత వర్షిన్ డి) అరుంధతిరాయ్

29. మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 'నమో యువ రోజ్‌గార్ కేంద్ర' ప్రధాన ఉద్దేశం?
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. 2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ 'ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్' ఏ రాష్ట్రానికి చెందింది?
ఎ) ఛత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. 'ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకీబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నియా

34. ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. స్కూల్ టీచర్ల కోసం 'మేఘశాల' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యానా

క్రీడా పురస్కారాలు

36. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ఠక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. 2017కిగాను 'ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపిచంద్

38. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న'కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝారియా ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. దేవేంద్రతోపాటు 2017కిగాను 'ఖేల్‌రత్న' పొందిన మరో క్రీడాకారుడు?
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. 2017కిగాను 'ధ్యాన్‌చంద్' అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. 2017కిగాను 'ద్రోణాచార్య' అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. 2017కిగాను 'అర్జున' అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజారా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి	19) ఎ	27) ఎ	35) సి
2) ఎ	8) డి	14) ఎ	20) సి	28) బి	36) బి
3) డి	9) బి	15) బి	21) డి	29) బి	37) డి
4) ఎ	10) ఎ	16) బి	22) ఎ	30) ఎ	38) సి
5) సి	11) ఎ	17) ఎ	23) సి	31) బి	39) బి
6) బి	12) ఎ	18) బి	24) బి	32) సి	40) ఎ
			25) డి	33) డి	41) డి
			26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్‌ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్‌ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

